కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 25, ఆగస్టు 2026 — 16 పేజీలు



భద్రతా నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం

కఠిన చర్యలు

నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి..

ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం..

2లో







గౌరవెల్లి పూర్తి చేసి.. హుస్నాబాద్‌ను

సస్యశ్యామలం చేస్తా

భూసేకరణకు రూ.250 కోట్ల నిధులు మంజూరు

కాల్వల నిర్మాణానికి రైతులు సహకరించాలి

ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి, ప్రభాతవార్త :

గౌరవెల్లి ప్రాజెక్టు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే తన ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం రూ.250 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. కాల్వల నిర్మాణానికి రైతులు సహకరిస్తే ప్రాజెక్టు లక్ష్యాలను త్వరగా చేరుకోవచ్చని పేర్కొన్నారు పల్లె పల్లెకు పొన్నం అన్న.. పల్లె పల్లెలో ప్రజా పాలన్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం చిగురుమామిడి మండలంలోని కొండాపూర్, నవాబుపేట, ఇందుర్తి, ఓగులాపూర్, గునుకులపల్లి గ్రామాల్లో మంత్రి విస్తృతంగా పర్యటించారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

2లో

ప్రతి పేద విద్యార్థి ఆకలి తీర్చడమే ప్రజా ప్రభుత్వ



లక్ష్యం

ప్రతి పేద విద్యార్థి ఆకలి తీర్చడానికి ప్రజా ప్రభుత్వం అన్ని విధాల ఘనంగా ఉందని విద్యార్థుల ఆకలి తీర్చి విద్యారంగంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంథనిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం సెంట్ర లైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా నిర్వాహకులు అల్పాహారాన్ని తయారు చేసే విధానాన్ని మంత్రికి వివరించారు.

మంథని ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన భోజనంలో రాజీ పడద్దు

సెంట్రలైజ్డ్ కిచెన్ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



భూముల రీసర్వే వేగం పెంచాలి

అధికార సమన్వయంతో పని చేయాలి

2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియను రెవెన్యూ, సర్వే , ల్యాండ్ రికార్డ్స్ అధికారులు సమన్వయం తో వేగంగా ప్రతి రోజు 40 ఎకరాల భూమిని రీ సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆదేశించారు.భూముల రీసర్వే ప్రక్రియ, భూ భారతి, సాదాబైనామా తదితర అంశాల పై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, రెవెన్యూ , సర్వే అధికారులతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహిం చారు. భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా ఆయా మండలాల లో ఎన్ని ఎకరాలు చేశారో, అందులో ప్రభుత్వ , పట్టా, భూములు ఎన్ని ఎకరాలు గుర్తించారో వంటి వివిధ అంశాల పై తహసీల్దార్లు, సర్వేయర్లను అడిగి తెలుసుకున్నారు.

భూ భారతి, సాదాబైనామా పై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రతి రోజు 40 ఎకరాల భూమి ని రీ సర్వే చేయాలి

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

భూముల రీ సర్వే, భూ భారతి, సాదాబైనామా తదితర అంశాల పై రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష





గౌరవెల్లి పూర్తి చేసి..
హుస్నాబాద్‌ను సస్యశ్యామలం చేస్తా

భూసేకరణకు రూ.250 కోట్ల నిధులు మంజూరు
కాల్వల నిర్మాణానికి రైతులు సహకరించాలి
పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి, ప్రభాతవార్త : గౌరవెల్లి ప్రాజెక్టు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే తన ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం రూ.250 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. కాల్వల నిర్మాణానికి రైతులు సహకరిస్తే ప్రాజెక్టు లక్ష్యాలను త్వరగా చేరుకోవచ్చని పేర్కొన్నారు.పల్లె పల్లెకు పొన్నం అన్న.. పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం చిగురుమామిడి మండలంలోని కొండాపూర్, నవాబుపేట, ఇందుర్తి, ఓగులాపూర్, గునుకులపల్లి గ్రామాల్లో మంత్రి విస్తృతంగా పర్యటించారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

భూసేకరణ పూర్తయితేనే పరిహారం

గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. భూసేకరణ పూర్తయిన వెంటనే అర్హులైన రైతులకు నిబంధనల మేరకు పరిహారం అందేలా చర్యలు తీసుకుం టామని భరోసా ఇచ్చారు. కాల్వల నిర్మాణానికి రైతులు సహకరించాలని కోరారు. ప్రాజెక్టు పూర్తయితే హుస్నాబాద్ నియోజకవర్గంలో వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి వస్తుందని పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి

రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ, అధిక ఆదాయం ఇచ్చే పంటలపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఆయిల్‌ఫామ్ సాగుకు మంచి అవకాశాలున్నా యని, ప్రభుత్వ ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకునేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు.

కొండాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు

కొండాపూర్ గ్రామంలో గుడిసెల్లో నివసిస్తున్న ఐదుగురు అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. రూ.20 లక్షలతో నిర్మించనున్న మహిళా సంఘాల భవనానికి శంకుస్థాపన చేశారు. ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామస్తుల సమస్యలను ఆడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

అర్హులందరికీ పింఛన్లు

నవాబుపేట, ఇందుర్తి, ఓగులాపూర్ గ్రామాల్లో పర్యటించిన మంత్రి ప్రభు త్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, బోదకాలు బాధితులు సహా పింఛన్లకు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులెవరూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలకు దూరం కాకుండా చూస్తామని స్పష్టం చేశారు.తోటపల్లి భూములపై రైతులకు భరోసా గతంలో తోటపల్లి రిజర్వాయర్ కోసం సేకరించిన భూముల అంశంపై రైతులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. ముంపు భూముల్లో పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా చూస్తామని పేర్కొన్నారు.

చెక్‌డ్యామ్‌కు కృషి

గ్రామ అవసరాలకు అనుగుణంగా చెక్‌డ్యామ్ నిర్మాణానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఓగులాపూర్‌లో ఇప్పటికే ఎనిమిది ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, రెండో దశలో మరిన్ని ఇళ్లు కేటాయించ నున్నట్లు వివరించారు.కార్యక్రమంలో భాగంగా గ్రామైక్య సంఘం భవనంలో మొక్కలు నాటారు. ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్ కనుకయ్య, ఎంపీడీఓ రామ్మోహన్‌చారి, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే వేగం పెంచాలి
అధికార సమన్వయంతో పని చేయాలి

భూ భారతి, సాదాబైనామా పై ప్రత్యేక దృష్టి సారించాలి
ప్రతి రోజు 40 ఎకరాల భూమి ని రీ సర్వే చేయాలి
విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
భూముల రీ సర్వే, భూ భారతి, సాదాబైనామా తదితర అంశాల పై రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియను రెవెన్యూ, సర్వే , ల్యాండ్ రికార్డ్స్ అధికారులు సమన్వయం తో వేగంగా ప్రతి రోజు 40 ఎకరాల భూమిని రీ సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆదేశించారు.భూముల రీసర్వే ప్రక్రియ, భూ భారతి, సాదాబైనామా తదితర అంశాల పై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, రెవెన్యూ , సర్వే అధికారులతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా ఆయా మండలాల లో ఎన్ని ఎకరాలు చేశారో, అందులో ప్రభుత్వ , పట్టా, భూములు ఎన్ని ఎకరాలు గుర్తించారో వంటి వివిధ అంశాల పై తహసీల్దార్లు, సర్వేయర్లను అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ. భూముల రీ సర్వే ప్రక్రియ మార్చి 2026 లో ప్రారంభం చేసినప్పటికీ ఇప్పటి వరకు పనుల్లో నెమ్మదిగా కొనసాగడం పై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా సేకరించాలని, లక్ష్యం నిర్దేశించుకుని, రీ సర్వే వేగంగా పూర్తి పారదర్శకత తో పూర్తి చేయాలని, సర్వే చేసిన గ్రామాల రికార్డులు సంబంధిత తహసీల్దార్లకు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో సర్వే చేసే ముందు ఆయా భూముల సర్వే నంబర్ల వివరాలు జీ.పీ.ఓ. లు,పంచాయతీ కార్యదర్శుల ద్వారా భూముల సమాచారం చేరవేయాలని తెలిపారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే, ఇతర పనులను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో నిత్యం పరిశీలించాలని సూచించారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే చేసేప్పుడు వివిధ శాఖల (వ్యవసాయ, ఇరిగేషన్ , అటవీ) అధికారులు పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. సర్వే పూర్తి వివరాలు క్షేత్రస్థాయి, రికార్డులలో పరిశీలించిన తర్వాత మిగతా ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల గుర్తింపు, పరిరక్షణ పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి తహసీ ల్దార్ తమ పరిధిలోని కార్యాలయ సిబ్బంది, సర్వే అధికారులతో భూము ల రీ సర్వే, భూ భారతి, సాదాబైనామా ప్రక్రియ పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు, ఏడీ సర్వే ,ల్యాండ్ రికార్డ్స్, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, ఆయా మండలాల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, AT JAGTIAL

1.A.NO. 86 OF 2026 Between:1. Smt. Ponnam Veeramma (Died) 2. Vasala Venkat Ramana 3. Vasala Satish Kumar (Died) 4. Vasala Chandra Shekar5. Kumari Prashanthi (Died) petitioners And Ponnam Srinivas Rao ... RespondentTo,Ponnam Srinivas Rao S/o. Late Ramanaiah, Age: 56 years, Occ:Employee in Singareni, R/o.H.No.1-3-183/4/2 (MC H.No.1056), Padmashali Colony, Kawadiguda, Hyderabad.Take notice that Petitioner filed petition against you U/s 5 ofLimitation Act by aggrieving with Judgement and decree dt.02-05-2025 on OS 110 of 2009 on the file of Hon'ble Senior Civil Judge, atJagtial for your appearance.Hence you appear on 01-10-2026 at 10.30 AM, in person orthrough counsel before the court, otherwise matter will be decided inyour absence.

"BY ORDER"

Jagtial **M.JANARDAN REDDYY**
Date: 23-08-2026 **B.A., LL.B, ADVOCATE, JAGTIAL**



ప్రతి పేద విద్యార్థి
ఆకలి తీర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

విద్యార్థులకు నాణ్యమైన భోజనంలో రాజీ పడద్దు
సెంట్రలైజ్డ్ కిచెన్ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త : ప్రతి పేద విద్యార్థి ఆకలి తీర్చడానికి ప్రజా ప్రభుత్వం అన్ని విధాల ఘనంగా ఉందని విద్యార్థుల ఆకలి తీర్చి విద్యారంగంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంథనిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అల్పాహారాన్ని తయారు చేసే విధానాన్ని మంత్రికి వివరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థు లతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యానికి, పోషకాహారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి శుభ్రమైన, పరిశుభ్రమైన వాతావరణంలో తయారుచేసిన నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని, అల్పాహారా న్ని అందించడమే లక్ష్యంగా ఈ సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం పథకం నిర్వహణ బాధ్యతలు చేపట్టిన హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులకు మంత్రి శ్రీధర్ బాబు అభినందన తెలిపారు. ఆహార నాణ్యత, శుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని, మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని విద్యార్థులకు సమయానికి అందించాలని అన్నారు. పిల్లల ఆరోగ్యమే ప్రభుత్వానికి ముఖ్యమని, ఆహార తయారీలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఈ ఆధునిక వంటశాల ద్వారా మంథని నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల తో పాటు పెద్దపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో కళాశాల విద్యార్థులకు వేడి వేడి, నాణ్యమైన అల్పాహారాన్ని సరఫరా కానుందని, దీనివల్ల విద్యార్థుల హాజరు శాతం, ఆరోగ్య ప్రమాణాలు మరింత మెరుగు పడతాయని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ ఎరుకల ప్రవంతి రమేష్ బాబు, హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ స్వామీజీ ప్రెసిడెంట్ సత్య గౌరచంద్రదాస ప్రభుజీ, సీఈవో కౌంతేయదాస ప్రభుజీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ చైర్మన్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి తో పాటు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, AT JAGTIAL

I.A. No. 606 OF 2021IN AS. SR. No:1365 OF 2021 Between : **Kasarapu Ravi Goud** ... PetitionerAnd1. Kasarapu Sathish Goud (Died on 29-08-2011) 2. Kasarapu Mallesham Goud (His where about not known) 3. Kasarapu Gouramma (Died on 28-05-2016) 4. Kasarapu Bhagyasri, W/o. Satish Goud (Late) 5. Kasarapu Srivineela, D/o. Satish Goud (Late) 6. Puli Laxman Goud (Died) 7. Puli Gangadhar Goud 8. Puli Srinivas Goud 9. Puli Tirupathi Goud 10.Puli Santhosh 11.Puli Sanjeev 12.Puli Mahesh Goud... RespondentsTO,**Kasarapu Mallesham Goud s/o late Lachham goud**, R/o H.No.2-3-89Market road Jagtial.Take notice that Petitioner filed IA No.606/2021 in SRNo.1365/2021 against you U/s 5 of Limitation Act on the file ofHon'ble Principal District Judge, at Jagtial for your appearance.Hence you appear on 16-09-2026 at 10.30 AM, in person orthrough counsel, otherwise matter will be decided in your absence.

"BY ORDER"

Jagtial **M.JANARDAN REDDY**
Date: 23-08-2026 **B.A., LL.B, ADVOCATE, JAGTIAL-505327**

ప్రబంధ 2కే26 మేనేజ్‌మెంట్ మీట్

..కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్‌లోని అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ,పీజీ కాలేజ్ మేనేజ్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో"ప్రబంధ - 2కే26" మేనేజ్‌మెంట్ మీట్‌ను ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సోమవారం నిర్వహించారు. కళాశాల చైర్మన్ వి.రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకకు శాతవాహన యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ కామర్స్ ప్రిన్సిపాల్ డా. ఎన్. రంగ ప్రసాద్ ముఖ్య అతిథిగా,ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రొఫెసర్ మల్లారెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు అకడమిక్స్‌తో పాటు క్రమశిక్షణ, నైపుణ్య ఆధారిత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగదాతలుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు



మేనేజ్‌మెంట్ క్విజ్, డిబేట్, షార్క్ ట్యాంక్, యాడ్ మేకింగ్ వంటి పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

22ఎ సమస్యను ప్రభుత్వమే పరిష్కరిస్తుంది

.కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



22ఎ సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వమే చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుంటే, ప్రతిపక్షాలు డ్రామాలు ఆడడం విడ్డూరంగా ఉందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ లో ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు..వదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ధరణి పేరుతో భూదందాలకు పాల్పడి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి స్పష్టమైన ఆదేశాలతో కలెక్టర్లు ఈసమస్యపై త్వరితగతిన విచారణ జరుపుతున్నారని తెలిపారు. 22ఎ పరిధిలో ఉన్నవారు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వమే బాధితుల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు.

ప్రజావాణికి స్పందన కరువు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండల పరిషత్ కార్యాలయంలో గత సోమవారం నుంచి ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన అంతంత మాత్రంగానే కనిపిస్తోంది. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కేవలం మూడు దరఖాస్తులు మాత్రమే వచ్చినట్లు అధికారులు తెలిపారు.మొదటి సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో నాలుగు దరఖాస్తులు రాగా, తాజాగా నిర్వహించిన ప్రజావాణిలో మూడు దరఖాస్తులు వచ్చాయి. వీటిలో రెండు దరఖాస్తులు విద్యుత్ సమస్యలకు సంబంధించినవి కాగా, ఒక దరఖాస్తు రెవెన్యూ సమస్యపై వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పటికీ, మండలంలో ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్‌రావు, తహసీల్దార్ ఎం.డి. మజీద్, ఎంఈఓ చెరుకు రాజన్న, ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, వెటర్నరీ డాక్టర్ రవీందర్, విద్యుత్ ఏఈ రాకేష్ కుమార్ ,వ్యవసాయ అధికారి కరుణ,అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు జ్యోతి, జానకి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య జూనియర్ కళాశాఫ్రెషర్స్ డే వేడుకలు

. కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ పంక్షన్ హాల్ లో శ్రీచైతన్య జూనియర్ కళాశాలల ఫ్రెషర్స్ డే వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు...చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ ముద్దసాని సాయి చైతన్యరెడ్డి, డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డితో పాటు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు భారీ సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ 2019లో కేవలం 520 మంది విద్యార్థులతో ప్రారంభమైన ప్రస్థానం, నేడు 2980 మంది విద్యార్థులతో కరీంనగర్ పట్టణంలో అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. సహకరించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు కెరీర్ పరంగా ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షి ంచారు. అనంతరం ఇంటర్2026 రాష్ట్రస్థాయి ఫలితాలలో అత్యుత్తమ మార్కులు



సాధించిన విద్యార్థులను, జేఈఈ మెయిన్స్,మెడిసిన్ లో సీట్లు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. ఈ విజయానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కృషి చేసిన అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు.

పట్టా భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించండి

.ఎమ్మెల్యే గంగుల కమలాకర్...

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏను దుర్వినియోగం చేస్తూ పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చడం సరికాదని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట బాధితులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించి,అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ భూముల రక్షణ కోసం రూపొందించిన ఈ నిబంధనను ప్రైవేట్ పట్టా భూములకు అన్వయించడంతో వేలాది మంది భూమి యజమానులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కరీంనగర్





నియోజకవర్గ పరిధిలోని రేకుర్తి, కొత్తఆస్వాడ, విద్యానగర్, కొత్తపల్లి ప్రాంతాల్లో ఊర్లకు ఊర్లే నిషేధిత జాబితాలో చేరడంతో ప్రజలు విద్య, వైద్యం, వివాహ అవసరాల కోసం కూడా భూములు విక్రయించలేని దుస్థితి నెలకొందన్నారు. చట్టపరమైన నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సెక్షన్ దుర్వినియోగంపై నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అర్హత ఉన్న పట్టా భూములను, తక్షణమే 22ఏ జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించకపోతే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బాధితులు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపేట గ్రా మ సర్పంచ్ ఎంపీడీవోకు వినతి పత్రం

ఎండపల్లి ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో కృపాకర్ కు కొత్తపేట సర్పంచ్ జి రెడ్డి మహేందర్ రెడ్డి, వినతి పత్రం అందించడం జరిగినది, ఇందులో భాగంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రాథమిక సహకార సంఘం ఎండపల్లి, కొత్తగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన (ఎఫ్ పి ఓ) రైతు ఉత్పత్తిదారుల సంఘం ఎండపల్లి (పిఏ సిఎస్) ఏర్పాటుచేసి మా రైతులకు ఎఫ్ పి ఓ లో వాటాధనం చెల్లించి ఏదైనా ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటు చేసుకోవడం వలన ప్రత్యక్ష మరియు పరోక్షంగా ను లాభం రైతులకు చేరుతుంది. పక్క మండలాలలో మాదిరిగా మన ఎండపల్లి మండలంలో పిఎసిఎస్ లో ఏర్పాటు చేయాలని రైతులు సమక్షంలో కోరుకుంటున్నాం.

ఎండపల్లిలో మండల స్థాయి ప్రజావాణి

ఎండపల్లి ప్రభాతవార్త

ఎండపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను అధికారులకు సమర్పించారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి, ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మండల ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ వాటి పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను కూడా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓ దొండ కృపాకర్, తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, సహాయ పంచాయతీరాజ్ ఇంజనీర్ పి. రాజు, మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ కాజా ఫైవద్దీన్, మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ, వైద్య శాఖకు చెందిన వి.వి. రమణవ్యాల్లి, శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి ఎం. ఆండాలు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పీహెచ్ మధుకర్, మండల హౌసింగ్ అధికారి ఎస్. గౌతమి, నీటిపారుదల శాఖ సహాయ ఇంజనీర్ స్వప్న, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఇ. నరేష్, టీజీఎన్‌పీఎల్ సహాయ ఇంజనీర్ బి. సమ్మయ్య, కమ్యూనిటీ కోఆర్డినేటర్ కె. రాజేశ్వరి, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ సహాయ ఇంజనీర్ స్తేఫీన్ తదితర 15 శాఖల అధికారులు, కింది స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.మండల ప్రజలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని అధికారులు తెలిపారు.ముచ్చటగా మూడు గంటల సమయాన్ని 15 శాఖల అధికారులు కెటాయించగా కేవలం 7 దరఖాస్తులు రావడం కొసమెరుపు. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ను ఎండపల్లి మండలానికి మంజూరు చేయాలని కొత్తపేట గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

గురుకులాల్లో 5నుండి 9వ తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు , కళాశాలలు బాలికల పాఠశాలలు మెట్పల్లి, జగిత్యాల లో బాలుర పాఠశాలలు కోరుట్ల, మేడిపల్లి, గొల్లపల్లి, మగ్గిడి 2026 27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి తొమ్మిదవ తరగతిలో మిగిలి ఉన్న సీట్ల భర్తీ చేయడం జరుగుతుందని అర్హత, ఆసక్తిగల విద్యార్థులు తేదీ ఈనెల 25 నుంచి 27 వరకు కోరుట్లలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో దరఖాస్తులు సమర్పించుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారి బండి బాబు తెలిపారు. దరఖాస్తు కావాల్సిన అర్హతలు విద్యార్థి తల్లిదండ్రుల వార్షికఆదాయం గ్రామ ప్రాంతాల్లో 1 లక్ష 50వేల, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షలు మించి ఉండరాదని, విద్యార్థి 2025, 2026 విద్యా సంవత్సరంలో ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 4,5,6,7,8 తరగతి పూర్తి చేసి ఉండాలని ప్రవేశ పరీక్ష రాసి అడ్మిషన్ పొందని వారు, ప్రవేశపరీక్ష హాల్ టికెట్ కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రములు స్టడీ,ఆధార్‌కార్డు, జిరాక్స్ కాపీలు సమర్పించాలని ప్రవేశ పరీక్షలు రాయని వారు కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రములు, స్టడీ పూర్వపు తరగతి మార్కుల మెమో, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు సమర్పించాల న్నారు. జగిత్యాల జిల్లా పరిధిలో గల ఐదు కళాశాలలో బాలికల మెట్పల్లిలో సీఈసీ మరియు ఎంఈసి విభాగంలో జగిత్యాల బాలికల కళాశాలల్లో ఎంపీసి, బైపీసీ విభాగంలో, బాలురు కోరుట్లలో సిఇసి, ఎంఈసి విభాగంలో, మేడిపల్లి బాలుర లో ఎంపీసీ,బైపీసీ విభాగంలో గొల్లపల్లి, మగ్గిడి కళాశాలలో ఎంపీసీ, బైపీసీ కిఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలి ఉన్న ఖాళీలకొరకు అడ్మిషన్ కావలసినవారు సంబంధిత కళాశాలలో సంప్రదించగలరని తెలిపారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

భీమారం, ప్రభాతవార్త:



గ్రామంలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు గాను, భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని ఉమ్మడి మేడిపల్లి ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పెట్రోలింగ్‌లో భాగంగా భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద ఉన్న యువకులు, వృద్ధులు, గ్రామస్తులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి మేడిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారని, అదే విధంగా మన్నెగూడెంలోనూ దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై సూచించారు. గ్రామంలో ఏదైనా చోరీ, ప్రమాదం లేదా ఇతర సమస్య జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా ఆధారాలు లభించడంతో సమస్యను త్వరగా పరిష్కరించేందుకు, నిందితులను గుర్తించేందుకు పోలీసులకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామంలోని యువత, వ్యాపారులు, ప్రజలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఖర్చు పెట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో జరిగే సమస్యలను అరికట్టడమే కాకుండా, సమస్యలు వచ్చినప్పుడు వాటి పరిష్కారానికి ఎంతో ఉపయోగపడుతుందని ఎస్సై శ్రీధర్ రెడ్డి సూచించారు.

విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని కట్టకుంట్ల జడ్పీహెచ్ఎస్‌పాఠశాలలో ట్రాఫిక్ ఎడ్యుకేషన్‌పై సోమవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎడ్యుకేషన్‌పై విద్యార్థులు ట్రాఫిక్ విద్య అవసరాన్ని, ప్రాముఖ్యతను వివరించారు.ప్రధానో పాధ్యాయులు హనుమాన్ సాగర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంతోపాటు ప్రమాదాల నుంచి ప్రాణాలను కాపాడుకోవడానికి ట్రాఫిక్ విద్య ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం, వేగ పరిమితిని పాటించడం, సిగ్నల్స్ పాటించడం వంటి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడటం ప్రమాదకరమని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులను విద్యార్థుల యొక్క ప్రవర్తనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, గోపికృష్ణ, ఇమామ్, రవీందర్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

21వ శతాబ్దపు నైపుణ్యాలపై రెండు రోజుల వర్క్‌షాప్

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రభుత్వ డిగ్రీకళాశాల, కోరుట్ల ఆధ్వర్యంలో, శాతవాహన విశ్వ విద్యాలయం, కరీంనగర్ - కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ సహకారంతో "21వ శతాబ్దపు నైపుణ్యాలు" అనే అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్ ఆగస్టు 24, 25 తేదీలలో ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కోరుట్ల సెమినార్ హాల్‌లో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం అకాడమిక్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాము-100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా నిర్వహించ బడుతుండటంతో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యా అర్హతలకే పరిమితం కాకుండా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సందీప్ మాట్లాడుతూ 21వ శతాబ్దపు నైపుణ్యాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయన్నారు.

భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణ మాసం రెండవ శనివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు వాటర్ షవర్ల కింద పుణ్య స్నానాలు ఆచరించి, క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు సత్యనారాయణ వ్రతం, కోడె మొక్కులు, కుంకుమ పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. శ్రావణ మాసం రెండవ సోమవారం కావడంతో శ్రీ రాజరాజేశ్వర స్వామి అంతరాలయంలో శ్రీ స్వామివారికి 11 మంది రుత్విక్కులచే మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఉపచార పూజలు ఏకాంతంగా నిర్వహించారు. స్వామివారిని 40వేల మంది భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

కోరుట్ల వార్త



జిల్లాస్థాయి అత్యపాత్య పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించిన కెపిఎస్ విద్యార్థులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా లోని స్వామి వివేకానంద స్టేడియంలో శనివారం రోజున ఘనంగా జరిగిన జిల్లా స్థాయి జూనియర్ అత్య పాత్య బాల బాలికల క్రీడా పోటీల్లో కేపిఎస్ పాఠశాల విద్యార్థులు కోరుట్ల మండల్ జట్టు తరుపున పోటీలలో పాల్గొని అద్భుత ప్రదర్శన కనబరిచారు. పాఠశాలకు విద్యార్థులు జయాన్, రక్షిత్, రిషిక్, నీరజ్ లు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారని కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం,వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శన పోటీల్లో ప్రతిభ కనబరచడం అభినందనీయం. జిల్లా సైన్స్ అండ్ మ్యాథ్స్ ఫెయిర్, జగిత్యాల ఆధ్వర్యంలో ఈ నెల 22న జగిత్యాలలోని యెగశాల క్రీసెంట్ హైస్కూల్‌లో జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కోరుట్ల బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 6వ, 8వ తరగతి విద్యార్థులు పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ పతకాలను సాధించారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సంబంధిత విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభించింది. విద్యార్థుల ప్రతిభను అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండేటి గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షి ంచారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

రూ.1 లక్ష 63వేల వంద నగదు, 52 పేక ముక్కలు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ఒక ఇంటి వద్ద డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కల పేకాట (3 కార్డ్స్ గేమ్) ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసు అధికారులు ఆదివారం రాత్రి దాడి నిర్వహించినట్లు జి. శ్యామ్ రాజ్ తెలిపారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 5 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి పేకాటకు పందెంగా ఉపయోగిస్తున్న రూ.1 లక్ష 63వేల వంద నగదు, 52 పేక ముక్కలు, 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై గేమింగ్ యాక్ట్ నిబంధనల ప్రకారం కేసు నమోదు చేశారు. డబ్బులు పందెంగా పెట్టి పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తమ పరిసరాల్లో జూదం లేదా పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

మద్యం మత్తులో వృద్ధురాలిని ఢీకొట్టి, కాలువలో తోసేసిన బైకర్

నేరాన్ని అంగీకరించిన నిందితుడు

14 రోజుల రిమాండ్‌కు తరలింపు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

మద్యం మత్తులో వాహనం నడిపి ఓ వృద్ధురాలి మృతికి కారణమైన వ్యక్తిని జగిత్యాల రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బడుగు దుబ్బరాజు అనే మహిళ ఆగస్టు 23 ఆదివారం ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో తాతమ్మ గుడిలో పనికి వెళ్లేందుకు ఇంటి నుండి బయలుదేరింది.తిమ్మాపూర్ శివారులోని మోతే బక్కన్న వ్యవసాయ పొలం సమీపంలో ఆమె అనుమానాస్పద స్థితిలో మృతిచెంది కనిపించడంతో స్థానికుల సమాచారం మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.జగిత్యాల డిఎస్పీ పురుషోత్తం,సిఐ సుధాకర్,ఎస్ఐ ఉమా సాగర్ క్లూస్ టీమ్‌తో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. పోస్టుమార్టం ప్రాథమిక నివేదికలో తలలో మెదడు వద్ద రక్తం గడ్డకట్టడం వల్లే ఆమె మరణించినట్లు వెల్లడైంది.దర్యాప్తులో భాగంగా సీసీటీవీ దృశ్యాలు,బైక్ నంబర్ ఆధారంగా జగిత్యాల ఇస్లాంపూర్ వాసి మొహమ్మద్ సమీ ఉద్దీన్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు.పొలాస గ్రామంలో స్నేహితుడితో కలిసి రాత్రంతా మద్యం సేవించి,ఉదయాన్నే మద్యం మత్తులోనే తన పల్సర్ బైక్ పై జగిత్యాలకు వస్తుండగా తిమ్మాపూర్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న దుబ్బరాజును బలంగా ఢీకొట్టినట్లు నిందితుడు అంగీకరించాడు. ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందడంతో భయాందోళనకు గురై మృతదేహాన్ని పక్కనే ఉన్న కాలువలోకి నెట్టివేసి మోతే రూట్ ద్వారా పారిపోయినట్లు తెలిపాడు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణం తీసినందుకుగాను నిందితుడిపై కేసు నమోదు చేసి,ప్రమాదానికి కారణమైన బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ జైలుకు తరలించినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందుతున్న వినతులు, ఫిర్యాదుల స్వీకరణ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో గత వారం నుండి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు నిర్దేశిత సమయంలోగా పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అర్జీదారుల సమస్యలను సానుభూతితో విని,వివిధ శాఖల మధ్య తగిన సమన్వయం సాధిస్తూ వేగంగా పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని,ప్రజావాణి ద్వారా వచ్చే ప్రజలకు న్యాయం చేకూరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో ఎంపిడివో రమా దేవి, తహసీల్దార్ హకీమ్,ఇతర శాఖల అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

నోడల్ అధికారి ఎంపీడీవో

జగిత్యాల,అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల అర్బన్ మండల పరిధిలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ నోడల్ అధికారిగా వ్యవహరించగా,తహశీల్దార్, పంచాయతీ రాజ్ ఏఈ,మండల వ్యవసాయ అధికారి,ఐసీడీఎస్ అధికారులు,పశుసంవర్ధక శాఖ అధికారి,నీటిపారుదల శాఖ ఏఈలతో పాటు వివిధ శాఖలకు చెందిన 20 మంది మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 3 దరఖాస్తులు వచ్చాయి.వీటిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు సంబంధించి 2, ఆర్టీసీ సమస్యలపై 1 అర్జీ నమోదయ్యాయి.ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ప్రజల సమస్యల పట్ల నిరక్ష్యం వహించకుండా వెంట వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

గుట్టల్లో అక్రమ మైనింగ్ ను వెంటనే అరికట్టాలని సీఎం

రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ గుట్టల్లో కొనసాగుతున్న అక్రమ మైనింగ్‌ను వెంటనే అరికట్టి, పర్యావరణాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.రేవంత్ రెడ్డికి సోమవారం లేఖ రాశారు. ఈ సందర్భం జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల పట్టణ సమీపంలోని నర్సింగాపూర్, తాటిపల్లి, మోరపల్లి, జాబితాపూర్, తిమ్మాపూర్ గ్రామాల సరిహద్దు గుట్టల్లో వాల్టా చట్టాన్ని తీవ్రంగా ఉల్లంఘిస్తూ అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారని లేఖలో ఆరోపించారు.ఈ తవ్వకాల వల్ల పర్యావరణ సమతుల్యత తీవ్రంగా దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో మల్యాల మండలం ఒడ్డెర కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు మట్టి తవ్వకాల వల్ల ఏర్పడిన నీటి గుంతల్లో పడి ప్రాణాలు కోల్పోయారని, అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అక్రమంగా తొలగించిన మట్టిని తిమ్మాపూర్ రెవెన్యూ పరిధిలోని ముప్పాల చెరువు శిఖం భాగంలో నింపడం వల్ల మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతినడంతో పాటు భూగర్భ జలాల పెంపుదలపై తీవ్ర ప్రభావం పడుతోందని వివరించారు. జగిత్యాల పట్టణ అవసరాలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరద కాలువ తవ్వకంలో లభించిన వందలాది ఎకరాల ఖిస్పోయిల్ స్టాక్‌ఖి మట్టి అందుబాటులో ఉన్నప్పటికీ,ప్రకృతి సిద్ధమైన గుట్టలను తవ్వడం వెనుక అక్రమార్కుల స్వార్థ ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు.కొందరు ప్రజాప్రతినిధులు,అక్రమార్కులు ప్రొక్లెయినర్లు,టిప్పర్లతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నా రెవెన్యూ,మైనింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం శోచనీయమని విమర్శించారు.ఇందుకు సంబంధించిన వివరాలను,గత 2014 నాటి పరిస్థితులను నేటి పరిస్థితితో గూగుల్ మ్యాప్ ద్వారా పోల్చి చూస్తే పర్యావరణానికి జరిగిన నష్టం స్పష్టమవుతుందన్నారు.తక్షణమే జగిత్యాల జిల్లాలోని అక్రమ తవ్వకాలపై దృష్టి సారించి,బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా కోరారు.

వర్గీకరణతో ఉద్యమం ఆగదు

ప్రజా సంక్షేమమే ఎమ్మార్పీఎస్ తదుపరి లక్ష్యం

అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి పోరాటాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ సాధించినంత మాత్రాన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ముగియదని ఇకపై అణగారిన వర్గాల సంక్షేమం వారి సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కొడిమ్యాల, మల్యాల మండలాల ఇన్‌చార్జి బోనగిరి కిషన్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి రేణుకుంట్ల సాగర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల, గ్రామస్థాయిలో నూతన కమిటీల నిర్మాణం చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా కొడిమ్యాల మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కమిటీలను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ కేవలం మాదిగల సమస్యలకే పరిమితం కాదని నాయకులు అన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల హక్కులు, సంక్షేమం కోసం గతంలో అనేక సామాజిక ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు. సామాజిక న్యాయం కోసం చేపట్టిన పోరాటాలతో ఇతర కుల, సామాజిక ఉద్యమ సంఘాలకు ఎమ్మార్పీఎస్ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇకపై ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు.కమిటీ ఎన్నిఎమ్మార్పీఎస్ కొడిమ్యాల మండల అధ్యక్షుడిగా బండారి నరేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా బొమ్మెన శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఎలగుర్తి విజయ్ మాదిగ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గుండు రమేష్ మాదిగ, బండారి దేవదాస్ మాదిగ, కార్యదర్శిగా బొడ్డు మహేష్ మాదిగ, కోశాధికారిగా పేదూరు రవి మాదిగ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు దుమాల గంగారాం మాదిగ పలువురు మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంట నీటి దారిమళ్లింపుపై ప్రజావాణిలో మత్స్యకారులు ఫిర్యాదు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలోని సాంబయ్య కుంటను ఆనుకొని అక్రమంగా తవ్వకాలు జరపడమే కాకుండా, విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసి నీటిని తోడేస్తుండటంతో తమ జీవనోపాధి దెబ్బతింటోందని జాబితాపూర్ గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి తమ సమస్యను విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ జాబితాపూర్ గ్రామంలో ఉన్న సాంబయ్య కుంటనే నమ్ముకొని దాదాపు 50 మత్స్యకార కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. కుంటలో చేప పిల్లలను పోసి,వాటిని సంరక్షించి,పట్టుకుని విక్రయించడం ద్వారా వచ్చే ఆదాయంతోనే తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు. అయితే,గ్రామానికి చెందిన ఆరె గంగన్న అనే వ్యక్తి సదరు కుంట పరిధిలో అక్రమంగా బావులు తవ్వి,అందులో రెండు 5 హెచ్ పి విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేశాడని ఆరోపించారు.ఆ మోటార్ల ద్వారా కుంటలోని నీటిని నిరంతరం తోడుతూ తన వ్యవసాయ పొలాలకు మళ్లిస్తున్నాడని,దీనివల్ల కుంటలోని నీరంతా పూర్తిగా ఇంకిపోయి,తాము ఎంతో వ్యయప్రయాసలకోర్చి పెంచుకుంటున్న చేప పిల్లలన్నీ చనిపోవడం జరిగిందని, తీవ్ర ఆర్థిక నష్టానికి గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సాంబయ్య కుంట వద్ద అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్లను తొలగించి,తమ మత్స్యకార కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జి.శంకర్, భుత గడ్డ ప్రభాకర్,గుడ్ల పోచయ్య,దగ్గు రాజేష్,గుడ్ల భాస్కర్,గుడ్ల శ్రీనివాస్, ఇరవేణి మల్లేష్, పాల్గొన్నారు.



ఊరికో బ్యాంకు ఉత్తదేనా...? మినీ బ్యాంకు లేక మల్లాపూర్ మండల ప్రజల ఇబ్బందులు

- కోట్లాది రూపాయల లావాదేవీలు జరుగుతున్నా అందని బ్యాంకు సేవలు

మల్లాపూర్, ప్రభాతవార్త:

రెండువేల జనాభా ఉన్న ప్రతి గ్రామానికి మినీ బ్యాంకు ఏర్పాటు చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించినప్పటికీ ఆ హామీలు క్షేత్ర స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని మల్లాపూర్ మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మొత్తం 22 గ్రామాలు ఉండగా, 11 గ్రామాలకు యూనియన్ బ్యాంకు సేవలు అందుతున్నాయి. మిగిలిన గ్రామాల ప్రజలు బ్యాంకు సేవల కోసం మండల కేంద్రం మల్లాపూర్, ముత్యంపేట తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. మండలంలోని అతిపెద్ద గ్రామాల్లో ఒకటైన వీవీ రావుపేట, వేంపల్లి వెంకట్రావుపేట గ్రామాల్లో వేలాది మంది ప్రజలు నివసిస్తున్నారు. ఆయా గ్రామాల్లో ఐకేపీ కొనుగోళ్ల ద్వారా ప్రతి సంవత్సరం రూ.5 కోట్లకు పైగా లావాదేవీలు జరుగుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు.అలాగే మహిళా సంఘాలు, రైతులు, ఇతర ఖాతాదారుల ద్వారా కూడా కోట్లాది రూపాయల ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయి.

మహిళా సంఘాలకూ తప్పని ఇబ్బందులు :

గ్రామాల్లో సుమారు 95 మహిళా సంఘాలు పొదుపులు, బ్యాంకు రుణాలు, వివో పొదుపుల ద్వారా పెద్ద మొత్తంలో లావాదేవీలు నిర్వహిస్తున్నాయి. బ్యాంకు సేవలు అందుబాటులో లేకపోవడంతో మహిళలు ప్రతి చిన్న పని కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాతాల్లో నగదు జమ చేయడం, నగదు ఉపసంహరణ, రుణాల చెల్లింపులు, చెక్కులు, ఇతర బ్యాంకింగ్ పనుల కోసం సమయం, డబ్బు రెండూ ఖర్చవుతున్నాయని పేర్కొంటున్నారు.బస్సు సౌకర్యం లేక అవస్థలువీవీ రావుపేట నుంచి ముత్యంపేటకు నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడం ప్రజలకు మరో సమస్యగా మారింది. బ్యాంకు పనుల కోసం ముందుగా మల్లాపూర్‌కు, అక్కడి నుంచి ముత్యంపేటకు వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు. సరైన సమయానికి బస్సులు లేకపోవడంతో గంటల తరబడి రోడ్లపైనే నిరీక్షించాల్సి వస్తోందని మహిళలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వీవీ రావుపేట గ్రామానికి చెందిన రెండు వేలకు పైగా ఖాతాదారులు బ్యాంకింగ్ సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్నా, గ్రామంలో బ్యాంకు లేదా మినీ బ్యాంకు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని గ్రామస్తులు అంటున్నారు.

బ్యాంకు ఏర్పాటు కోసం ఉద్యమానికి సిద్ధం :



సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ .. గ్రామంలో బ్యాంకు, పోస్టాఫీస్ ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. బ్యాంకు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.సర్పంచ్ కనుముల వెంకటేష్ మాట్లాడుతూ.. వీవీ రావుపేటలో వెంటనే బ్యాంకు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రెండు గ్రామాల ప్రజలు, ముఖ్యంగా మహిళలు, రైతులు బ్యాంకు సేవల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదని, ఇకనైనా బ్యాంకు ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.



రంజాన్ మాట్లాడుతూ..

మహిళలు, యువకులు, విదేశాలకు వెళ్లే వారు బ్యాంకు పనుల కోసం ముత్యంపేటకు వెళ్లి రావడం ఇబ్బందిగా మారిందన్నారు. బ్యాంకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వీవీ రావుపేటలో బ్యాంకు లేదా మినీ బ్యాంకు ఏర్పాటు చేసి ప్రజల సమస్యను పరిష్కరించాలని కోరారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీవీ రావుపేటతో పాటు పది వేలకుపైగా జనాభా ఉన్న గ్రామాల్లో మినీ బ్యాంకు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రూరల్ హెల్త్ కేర్ ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకున్న డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ అన్నమయ్య హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డికి రూరల్ హెల్త్ కేర్ ఎక్స్‌లెన్స్ అవార్డు-2026 లభించింది. హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. గత 23 సంవత్సరాలుగా డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డి మెట్‌పల్లి ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా ప్రతి శనివారం పేద, నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు, అవసరమైన వారికి తక్కువ ఖర్చుతో శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ సేవాభావాన్ని చాటుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు నిస్వార్థంగా వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను గుర్తించి సత్కరించేందుకు వెల్‌కేర్ ఇండియా సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ అవార్డులను అందించారు. రాష్ట్రంలోని వివిధ గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న 30 మంది వైద్యుల పేర్లను పరిశీలించిన అనంతరం, మెట్‌పల్లి నుంచి డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డిని ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ నర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వెల్‌కేర్ ఇండియా సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ సి. సాయిరాం, జెస్ కార్డియా మహారాష్ట్ర ఇండస్ట్రియల్ ప్రతినిధులు, కార్డియాలజిస్ట్ డాక్టర్ ధీర్ జావేద్ ఖాన్ తదితరులు డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డికి అవార్డును అందజేశారు.



వర్షాకాలంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం

మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



వర్షాకాలంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విధి నిర్వహణలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఇబ్బందులు కలగకుండా మెట్‌పల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం శానిటేషన్ సిబ్బందికి రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమానికి మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ముఖ్య అతిథిగా హాజరై పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్‌కోట్లు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ.. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కార్మికుల ఆరోగ్యం, భద్రతకు మున్సిపాలిటీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.వర్షాకాలంలో విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన రక్షణ సామగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించి తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు బత్తుల నరేష్, గుడికందుల అజయ్, ఖాజా అజీముద్దీన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్ నాయక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్‌తో పాటు మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ రుణాలు మంజూరు చేయాలి

బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:

బోయిన్ పల్లి మండలం లో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రుణాలు గత కొద్ది కాలంగా రాకపోవడం వల్ల నిరుద్యోగ యువత ఇబ్బందులకు గురి అవుతున్నారని తక్షణమే గమనించి బీసీ రుణాలు మంజూరి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు రాజు,రమేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



పట్టాలు ఇచ్చారు..స్థలాలు మరిచారు

ఇంటి స్థలాలు ఇప్పించాలని ఆర్డీఓ కు వినతి.

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని కోనరావుపేట గ్రామంలో గతంలో ఇంటి స్థలాలు మంజూరు చేస్తూ పట్టాలు ఇచ్చి..స్థలాలు మరిచారని,ప్రస్తుతం తమ ఇంటి స్థలాలు ఇప్పించాలని ఆర్డీఓ నరసింహారావు కు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం లో లబ్ధిదారులు సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మారు గంగారెడ్డి, ఉపసర్పంచ్ జక్కని పరందాములు మాట్లాడుతూ..కోనరావుపేట గ్రామంలో 2009 సంవత్సరం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కొనుగోలు చేసిన భూమిలో గత 3సంవత్సరాల క్రితం ఇళ్ల స్థలాల పట్టాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు,కాని ఇంత వరకు లబ్ధిదారులకు వారి స్థలాలు చూపించలేరని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

7వ వార్డులో నేడు ఉచిత వైద్య శిబిరం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్ జన్మదినాన్ని పురస్కరించుకుని మెట్‌పల్లి పట్టణంలోని 7వ వార్డులో మంగళవారం (ఆగస్టు 25) ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వార్డు కౌన్సిలర్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప-వేణుగోపాల్ తెలిపారు. వార్డులోని గోసంగి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ఈ శిబిరంలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వైష్ణవ్,డాక్టర్ నవ్య పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించనున్నారు. షుగర్, థైరాయిడ్, ఊబకాయం, గుండె సంబంధిత వ్యాధులతో పాటు వివిధ రకాల అనారోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.అవసరమైన వారికి వైద్యుల సూచన మేరకు మందుల ను కూడా ఉచితంగా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 7వ వార్డు ప్రజలతో పాటు మెట్‌పల్లి పట్టణంలోని ప్రజలు ఈఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ధర్మపురి స్వరూప-వేణుగోపాల్ కోరారు.

బంధనకల్ గ్రామానికి రెగ్యులర్ ఏఇఓను నియమించాలి

ముస్తాబాద్ ప్రభాత వార్త:



బంధనకల్ గ్రామములో అత్యధిక రైతులు వ్యవసాయంపై ఆధారపడతారు. ఇప్పుడున్న వ్యవసాయ విస్తరణ అధికారి ఇన్చార్జి గా వ్యవరిస్తున్నారు.ప్రస్తుతం ఇన్చార్జి గా వున్న వ్యవసాయ విస్తరణ అధికారి సేవలు పూర్తి స్థాయిలో రైతులకు అందడము లేదని, గ్రామములో అధిక సంఖ్యలో రైతులు వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నందున రెగ్యులర్ విస్తరణ అధికారి అవసరం రైతులకు ఉందనీ, సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కార్తీక్ రెడ్డి రైతుల కోసం రెగ్యులర్ విస్తరణ అధికారి కావాలని ఎంపిడిఓ కు వినతి పత్రం అందజేశారు.

మండలస్థాయి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి ఆకస్మిక తనిఖీ
- చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన

ఎల్లారెడ్డిపేట,ఆగస్టు 24,ప్రభాతవార్త :





ప్రతి సోమవారం నిర్వహించే మండల స్థాయి ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుండగా, ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వివిధ శాఖల మండల స్థాయి అధికారుల హాజరును పరిశీలించారు. గత వారం ప్రజావాణికి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? తదితర అంశాలపై ఆరా తీశారు. చేయూత నూతన పెన్షన్ ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులను పరిశీలించారు. చేయూత పెన్షన్ కోసం కావలసిన వివిధ ధ్రువీకరణ పత్రాలు రెవెన్యూ అధికారులు త్వరితగతిన అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంతోపాటు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు. ఆయా మండలాల ప్రజలు తమ మండల కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రజావాణిలో ఎంపీడీఓ సత్తయ్య, డిప్యూటీ తహసీల్దార్ వేణు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి 142 దరఖాస్తులు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 06 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 05 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలన్నారు.మండలాల్లో స్వీకరరాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలాల వారీగా దరఖాస్తులు వివరాలుబోయినపల్లి ఎంపీడీఓ



కార్యాలయానికి 09, చందుర్తి మండలం 0, ఇల్లంతకుంట మండలం 10, గంభీరావుపేట మండలం 10, కోనరావుపేట మండలం 02, ముస్తాబాద్ 11, రుద్రంగి మండలం 02, తంగళ్లపల్లి మండలం 10, వీర్నపల్లి మండలం 07, వేములవాడ అర్బన్ మండలం 05, వేములవాడ రూరల్ మండలం 12, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి 03 చొప్పున వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగు తుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల దరఖాస్తులను ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు. ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : ఎస్పీ అశోక్

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం,పోలీసు శాఖ చేపడుతున్న చర్యల్లో భాగంగా, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తంగళ్లపల్లి మండల కేంద్రంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఎస్పీ సిరిసిల్ల అశోక్ నేతృత్వంలో ప్రత్యేక నార్కోటిక్ జాగిలాల డ్రగ్స్ డిటెక్షన్ డాగ్స్ సాయంతో మండల కేంద్రంలోని పలు పాన్‌షాపులు, కిరాణా దుకాణాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు.ఈ తనిఖీల సందర్భంగా దుకాణాల్లో ఎలాంటి నిషేధిత మాదక ద్రవ్యాలు, గుట్కా లేదా గంజాయి వంటి పదార్థాలు విక్రయిస్తున్నారా అనే కోణంలో జాగిలాలతో క్షుణ్ణంగా పరిశీలించారు. యువతను పెడదోవ పట్టించే డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగానికి ఎవరైనా పాల్పడితే వారిపై ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠినచర్యలు తప్పవని ఎస్పీ అశోక్ హెచ్చరించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

విదేశీ కలుపు మొక్కలను నిర్మూలించాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

విదేశీ కలుపు మొక్కల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఈకో ఫాన్ సొసైటీ విదేశీ కలుపు మొక్కల నిర్మూలనపై అవగాహన, గుర్తింపు కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. విదేశీ ఆక్రమణ మొక్కల నిర్మూలన ఉద్యమానికి ప్రతీకగా రూపొందించిన ప్రత్యేకమైన థంబ్స్ డౌన్ సంకేతాన్ని పాల్గొన్న వారందరూ ప్రదర్శించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ విదేశీ మొక్కల జాతుల వ్యాప్తిని అడ్డుకుని, వాటిని నిర్మూలించి, స్థానిక జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని పిలుపు నిచ్చారు. స్థానిక పర్యావరణ వ్యవస్థలను పరిరక్షించడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు. విదేశీ కలుపు మొక్కల నిర్మూలన, స్థానిక



జీవవైవిధ్య పరిరక్షణ, ప్రజల్లో పర్యావరణ అవగాహన పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తామని సామూహిక ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఈకో ఫాన్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మెట్టుసాయి సంపత్, రాష్ట్ర సమన్వయకర్త తలారి విక్రమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

కిష్టారావుపల్లెలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని కిష్టారావుపల్లెలో సోమవారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక సర్పంచ్ జక్కుల మల్లవ్వ తిరుపతి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన సేవలు అందనున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్డుల ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో జిపివో ఆంజనేయులు, కార్యదర్శి అంజయ్య,వార్డు సభ్యులు, గ్రామస్తులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

మతసామరస్యంతో పండుగలు నిర్వహించుకోవాలి

- సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్ర చారి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



మిలాద్ ఉల్ నబి పండుగ సందర్భంగా సోమవారం సిరిసిల్ల డిఎస్పీ కార్యాలయంలో సిరిసిల్ల పట్టణ పరిధిలోని మతపెద్దలతో డిఎస్పీ నాగేంద్రచారి శాంతి సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో మతసామరస్యం ఉట్టిపడేలా పండుగలు నిర్వహించుకోవలని సూచించారు.ప్రజలంతా పండుగలను మత సామరస్యం తో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నమని,ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్.ఐ గణేష్, మతపెద్దలు పాల్గొన్నారు.

గీతా కార్మికులకు గుర్తింపు కార్డుల పంపిణి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని 11 మంది గీతా కార్మికులకు జిల్లా ఎక్సైజ్ సీఐ ఎం శ్రీనివాస్ సోమవారం పెన్షన్ దరఖాస్తుల కోసం గీత కార్మికులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.అర్హులైన గీతా కార్మికులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆయన గీత కార్మిక సంఘ సభ్యులను కోరారు.50 సంవత్సరములు నిండిన గీతా కార్మికులు ఐడి కార్డు కలిగి ఉన్నటువంటి వారు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆయన గీతా కార్మిక సభ్యులను కోరారు.కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై బత్తిని ప్రణీత్ గౌడ్, ఇల్లంతకుంట గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్ గౌడ్,కోశాధికారి ముంజ భాస్కర్,సార రమేష్, కొయ్యడ రామచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలువార్డు సభలు నిర్వహించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి..

ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు/వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్య ప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు/వార్డు సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనంలో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రంలో సభలు నిర్వహించాలని తెలిపారు. సంబంధిత బీఎల్ఓలు, ఎన్నికల పరిశీలకులు సభల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ సభలు/వార్డు సభల నిర్వహణపై బీఎల్ఓల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. సభల వద్ద ఫారం6, ఫారం7, ఫారం8 తదితర అవసరమైన ఫారాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. గ్రామ సభ/వార్డు సభలో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని, జాబితాలో పేరు లేని అర్హత కలిగిన భారతీయ పౌరులను గుర్తించాలని సూచించారు. 01.10.2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే వారు ఫారం6తో పాటు డిక్లరేషన్ ఫారం, అవసరమైన ఆధారాలను సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేదా ఇతర వివరాల్లో తప్పులు, వ్యత్యాసాలు ఉన్నట్లయితే ఫారం8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు వివరించాలని అన్నారు. అర్హత లేకపోయినా జాబితాలో పేరు నమోదైన వారిని గుర్తించి, అదే నియోజకవర్గానికి చెందిన ఓటరు ఫారం7 ద్వారా అభ్యంతరం సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లందరికీ నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం 7 రోజుల వ్యవధి ఉండేలా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మొత్తం 1,92,962 నోటీసులు జనరేట్ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 1,59,098 నోటీసులు జనరేట్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఏఈఆర్ఓలతో ప్రత్యేకంగా సమావేశమైన జిల్లా కలెక్టర్, నోటీసుల జారీ, పంపిణీ, యాప్‌లో వివరాల అప్‌లోడ్ ప్రక్రియపై సమీక్షి ంచారు. ప్రతి ఏఈఆర్ఓ నుంచి వేగవంతమైన చర్యల కోసం కార్యాచరణ ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల జనరేషన్, పంపిణీ, అప్‌లోడ్ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. నోటీసులు అందజేసిన ప్రతి సందర్భాన్ని బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 821 నోటీసులు అందజేసినప్పటికీ, వాటిలో 77 నోటీసుల పంపిణీ వివరాలు మాత్రమే యాప్‌లో అప్‌లోడ్ అయినట్లు తెలిపారు. నోటీసు అందజేయడం, దానికి సంబంధించిన ఫొటో, వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయడం ఏకకాలంలోనే జరగాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. నోటీసుల వివరాల నమోదు, అప్‌లోడ్ విషయంలో కేవలం డీటీపీ ఆపరేటర్లపై ఆధారపడవద్దని, తప్పులు జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత ఎంఆర్ఓలు స్వయంగా పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. నోటీసుల జారీ, పంపిణీ, వివరాల అప్‌లోడ్ ప్రక్రియకు సంబంధించి ఏఈఆర్ఓలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. బి ఎల్. ఓ.లకు నేరుగా ఫోన్ లో పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. ఆగస్టు 27న నిర్వహించనున్న గ్రామ సభలు/వార్డు సభలను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షి ంచే విధంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.డి. వో లు, ఏఈఆర్ఓలు,

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 53

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 53 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజావాణికి సంబంధించి ప్రస్తుతం మొత్తం 182 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో 93 దరఖాస్తులు 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్నట్లు జిల్లా ప్రజావాణి నివేదికలో వెల్లడైంది. పెండింగ్ దరఖాస్తుల్లో జిల్లా పంచాయతీ కార్యాలయం వద్ద 28, జగిత్యాల మున్సిపాలిటీ వద్ద 23, జిల్లా ఐ అండ్ సి ఏ డి వద్ద 17, ఎ డి ఎస్ ఎల్ ఆర్ వద్ద 15, మెట్ పల్లి మున్సి పాలిటీ వద్ద 10, కోరు ట మున్సి పాలిటీ వద్ద 9, జిల్లా కలె క్టర్ కార్యాలయం వద్ద 9, డి ఆర్ డి ఏ వద్ద 9 దరఖాస్తులు ఉన్నాయి. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు పరిశీలించి, సమస్యకు పరిష్కారం చూపడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరించి, ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి. ఎస్. లత, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ నూతన అసిస్టెంట్ డైరెక్టర్ కు సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా డాక్టర్ సలు వాజీ శ్రీధర్ నూతన పదోన్నతి పదవిబాధ్యతలు చేపట్టారు ఇంతవరకు మెట్ పల్లి పట్టణ ప్రధాన పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ రామచంద్రుడు బాధ్యతలు నిర్వర్తించారు డాక్టర్ సలు వాజి శ్రీధర్ అసిస్టెంట్ డైరెక్టర్ గా నూతనంగా పదోన్నతిపదవి బాధ్యతలు చేపట్టినందుకు జిల్లా కార్యాలయంలో సోమవారం వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ మారిశెట్టి శ్రీనివాస్ బాబు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కార్యాలయం సూపరిండెంట్ పోలుక అశోక్ కుమార్ సీనియర్ అసిస్టెంట్లు శైలజ శ్రావణి జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్ రాజయ్య కుమారస్వామి ఆఫీస్ సబార్డినేట్స్ అభినందనలు తెలిపారు

గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 17 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.



బంద్ కు వ్యతిరేకంగా ప్రభుత్వ కుట్రలు విఫలం ఆటోల బంద్ విజయవంతం

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త :

ఆటోల బంద్ ను విఫలం చేసేందుకు ప్రభుత్వం చేసిన కుట్రలు విఫలమై, బంద్ విజయవంతమైందని ఆటో కార్మిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా 7500 ఆటోల, ఆటో కార్మికులు బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ప్రభుత్వంతో ఆటో కార్మికుల చర్చలు సఫలమని ప్రకటించి, ఆదివారం రాత్రికిరాత్రే ఆటో సంఘాల బందును విచ్ఛిన్నం చేయడానికికాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించిందని ఆరోపించారు. ఒకవేళ నిజంగానే చర్చలు జరిపినట్లైతే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా ముందుకు వచ్చి మా ఆటో నాయకులతో కలిసి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. సమస్యలను పరిష్కరించాలనే చితశుద్ధి ప్రభుత్వానికి ఉంటే కార్మిక శాఖ మంత్రి ద్వారా గాని, రవాణా శాఖ మంత్రిగాని 750000 మంది ఆటో కార్మికుల కోసం మాట్లాడానికి చొరవ చూపేవారన్నారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఇందిరమ్మఇండ్లు మంజూరు చేయాలని, ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలని, రాపిడో, ప్రమాద భీమను అమలు పరచాలని, వోలాలో నడుస్తున్న టూవీలర్ బైక్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండారి సంపత్ పటేల్, మానకొండూరు నియోజకవర్గం ఇన్చార్జి అంతగిరి సంపత్, ఉపాధ్యక్షులు కొత్తూరి సత్యనారాయణ, ఇరవేణి కుమార్, కొత్తూరు రఘు, దండు అంజయ్య, కుకట్ల సంపత్, కోశాధికారి చిట్టిమల్ల నాగభూషణం, కార్యదర్శులు వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్, రమేష్, మీర్జా అష్టల్ బేగ్, ఇరుకుల్లా మహేష్, మారం సంపత్, సహాయ కార్యదర్శులు మహమ్మద్ యాకూబ్, బిర్లా రాజు, శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు కూర్మాచలం వేణుమాధవ్, వీర్ల పరమేష్, బొంగోని శ్రీనివాస్ గౌడ్, కాల్వ మధుబాబు, నగునూరి ఎల్లయ్య, విపార్క్ అధ్యక్షులు సజ్జన రమేష్, చిర్ర సంపత్, మహమ్మద్ సలీం, బొగ్గుల మల్లేశం, పెద్దులు, నరసింహ నాయక్, నాగుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



వివాహితపై లైంగిక వేధింపులు:

సిసికెమెరాలు ఆధారం బైక్ మెకానిక్ అరెస్ట్, రిమాండ్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

వివాహితను బెదిరించి లైంగికంగా వేధించిన కేసులో బైక్ మెకానిక్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

కేసు వివరాలు:

పరిచయం !! వేధింపులు: కరీంనగర్ రూరల్ మండల పరిధిలోని బొమ్మకల్ (మధురానగర్) ప్రాంతానికి చెందిన వివాహిత కుటుంబంతో సీతారాంపూర్‌కు చెందిన బైక్ మెకానిక్ మెడిదొడ్డి సాయికుమార్‌కు ఆరు నెలల క్రితం పరిచయం ఏర్పడింది. దీనిని ఆసరాగా చేసుకుని సాయికుమార్ ఆమెకు ఫోన్లు, మెసేజ్‌లు చేస్తూ వేధించేవాడు.

బ్లాక్‌మెయిల్: భర్త లేని సమయంలో ఇంటికి వచ్చి చంపుతానని బెదిరిస్తూ బలవంతంగా శారీరక వేధింపులకు గురిచేశాడు.

సిసిటీవీ ఆధారాలు: భార్య ప్రవర్తనపై అనుమానంతో భర్త ఇంట్లో సీసీ కెమెరా ఏర్పాటు చేయగా నిందితుడి వేధింపులు రికార్డయ్యాయి. దీంతో దంపతుల మధ్య వివాదం రేగి విడాకుల నోటీసు వరకు వెళ్ళింది. బాధితురాలు నిందితుడిని ప్రశ్నించగా తీవ్రంగా బెదిరించడంతో ఆమె కరీంనగర్ రూరల్ పోలీసులను ఆశ్రయించింది.

పోలీసుల చర్య:బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు, సీసీటీవీ దృశ్యాలను ఆధారంగా సేకరించారు. పరారీలో ఉన్న నిందితుడు గణేశ్‌నగర్‌లోని తన బైక్ మెకానిక్ షాపు వద్ద ఉన్నాడని సమాచారం అందడంతో రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు.

నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. అలాగే బాధితురాలిని వైద్య పరీక్షలతో పాటు సహాయం కోసం కరీంనగర్‌లోని 'భరోసా' సెంటర్‌కు పంపించినట్లు వెల్లడించారు.



మిలాద్ ఉన్ నబీ పండుగను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలి

శాంతిభద్రతల పరిరక్షణ, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు.ప్రత్యేక నిఘా ఏర్పాటు

మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా జోన్॥ డీఐజీ సన్ ప్రీత్ సింగ్ వీడియో కాన్ఫరెన్స్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

రానున్న మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై జోన్॥ డీఐజీ సన్ ప్రీత్ సింగ్ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జోన్॥ పరిధిలోని అన్ని జిల్లాల పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, ఎస్‌హెచ్‌ఓలు, పైస్థాయి పోలీస్ అధికారులు పాల్గొన్నారు. మిలాద్ ఉన్ నబీ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో భద్రతా చర్యలు చేపట్టాలని డీఐజీ అధికారులకు సూచించారు.పండుగ సందర్భంగా మతపరమైన కార్యక్రమాలు, ఊరేగింపులు జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలతో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.పండుగ సందర్భంగా సోషల్ మీడియా వేదికలపై వచ్చే తప్పుడు ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు, వదంతులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వాటి కారణంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నగరాంచారు. అదేవిధంగా ధర్నాలు, నిరసన కార్యక్రమాలు జరిగే ప్రదేశాల్లో బాధితులు, ఆందోళనకారుల సమస్యలను పోలీసులు ఓపికగా, సంయమనంతో విని స్పందించాలని డీఐజీ సూచించారు. పరిస్థితులను ఉద్రిక్తంగా మార్చకుండా ప్రజలతో సమన్వయంతో వ్యవహరించాలని, అవసరమైన సందర్భాల్లో వారిని సురక్షి తంగా అక్కడి నుంచి తరలించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, మిలాద్ ఉన్ నబీ పండుగను ప్రశాంతంగా, సోదరభావంతో నిర్వహించేలా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని జోన్॥ డీఐజీ అధికారులకు స్పష్టం చేశారు.



భద్రతా నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.

సి పి నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ వార్షిక తనిఖీ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్ నగరంలోని ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సోమవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్వహణ, వివిధ విభాగాల పనితీరుతో పాటు సిబ్బంది విధులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులు, రిజిస్టర్లు, కేసుల వివరాలు, ట్రాఫిక్ నిర్వహణ దస్త్రాలను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ !! నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ట్రాఫిక్ ఫిర్యాదులు, సమస్యలపై వెంటనే స్పందించి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా రద్దీకి అనుగుణంగా సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించాలి.

చట్టపరమైన చర్యలు: రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.

ప్రజలతో మర్యాద: ట్రాఫిక్ సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి, సీఐలు సంజీవ్ కుమార్, అంజయ్య, ఎస్సైలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

టీచర్ల ఎంపికలో పైరవీలకు ఆస్కారం లేదు జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :

అంగన్వాడి టీచర్ల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని, ఎలాంటి పైరవీలకు ఆస్కారం ఉండబోదని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టులో 20 అంగన్వాడి టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయగా 535 దరఖాస్తులు వచ్చాయని, హుజురాబాద్ ప్రాజెక్టులో 16 పోస్టులకు 449, కరీంనగర్ రూరల్ ప్రాజెక్టులో 16 పోస్టులకు 574, కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టులో 8 పోస్టులకు 609 మంది దరఖాస్తు చేశారని పేర్కొన్నారు. మొత్తంగా జిల్లాలో 60 పోస్టులకు గాను 2,167 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. త్వరలో అభ్యర్థుల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను ప్రారంభిస్తామని, వెరిఫికేషన్ తేదీని అభ్యర్థులకు తెలియజేస్తామని పేర్కొన్నారు. అంగన్వాడి టీచర్ల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పైరవీలకు ఆస్కారం లేదని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. ఇంటర్ మార్కుల మెరిట్, ప్రత్యేక కేటగిరీలైన వితంతువులు, అనాథలు, దివ్యాంగుల మార్కులు, జిల్లా ఎంపిక కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూ ఆధారంగా మాత్రమే అభ్యర్థి ఎంపిక చేయబడతారని వివరించారు. ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామని చెబితే వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకమని తెలిపారు.

శాంతియుతంగా మిలాద్ ఉన్ నబి జరుపుకోవాలి: కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

కరీంనగర్,ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకుని కమిషనర్ గౌష్ ఆలం ముస్లిం మత పెద్దలు, వివిధ కమిటీల ప్రతినిధులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మర్కజీ మిలాద్ కమిటీ, సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ, మదరసా అన్వార్ ఉల్ ఉలూమ్ కమిటీల బాధ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ... మిలాద్ ఉన్ నబి పండుగను, అలాగే చివరి రోజున నిర్వహించే ర్యాలీని నగరంలో అత్యంత శాంతియుత, సోదర వాతావరణంలో జరుపుకోవాలని కమిటీ సభ్యులను కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా సాధారణ షరతులతో కూడిన అనుమతులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పండుగ నిర్వహణకు అవసరమైన పూర్తి పోలీస్ భద్రతా ఏర్పాట్లను కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్ గౌడ్‌లతో పాటు పలువురు మిలాద్ కమిటీ సభ్యులు, మత పెద్దలు పాల్గొన్నారు.



ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందిస్తాం

– కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను చేరవేస్తూ, పేద ప్రజలందరికి అండగా నిలుస్తున్నామని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం మన ఊరు మన కాంగ్రెస్ మన ప్రణవ్ కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ మండల పరిధిలోని 16 గ్రామాల్లో రూ. 16 లక్షల విలువ చేసే 46 ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కులను ఆయన ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు నేరుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ... సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ముందుంటుందని స్పష్టం చేశారు. సంక్షేమంతో పాటు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరు కోసం మంత్రులు, ఉన్నతాధికారులతో నిరంతరం చర్చిస్తున్నట్లు తెలిపారు. పర్యటనల్లో ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనారోగ్యం, అత్యవసర సమయాల్లో సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పించడంపై లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించి, నూతన గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, జిల్లా అధికార ప్రతినిధులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొలుగూరి కిరణ్, సింగిల్ విండో చైర్మన్ సుగుణాకర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రణవ్ బాబు హామీతో ముగిసిన జర్నలిస్టుల పోరాటం

తొమ్మిది రోజుల రిలే నిరాహార దీక్ష విరమణ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

న్యాయమైన డిమాండ్ల సాధనకై హుజురాబాద్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా వద్ద స్థానిక జర్నలిస్టులు గత తొమ్మిది రోజులుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం ముగిశాయి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు దీక్షా శిబిరాన్ని సందర్శించి, సమస్య పరిష్కారానికి సృష్టమైన హామీ ఇవ్వడంతో జర్నలిస్టులు తమ ఆందోళనను విరమించారు.ఈ సందర్భంగా ఆయన జర్నలిస్టులకు నిమ్మరసం తాగించి దీక్షను విరమింపజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చొరవతో కేసీ క్యాంప్‌లో జర్నలిస్టులకు నివేశన స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. దీంతో జర్నలిస్టులు అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకుని, ఇంటి పన్నులు, కరెంటు బిల్లులు సైతం చెల్లిస్తున్నారు. అయితే, కాంగ్రెస్ నేత గూడూరు స్వామి రెడ్డి కోర్టును ఆశ్రయించడంతో అధికారులు మౌలిక వసతుల కల్పనను నిలిపివేశారు. చేతికి అందిన ఇళ్లు ఎక్కడ చేజారిపోతాయోనన్న ఆందోళనతో జర్నలిస్టులు తొలుత మూడు రోజుల పాటు నిరసన ప్రదర్శనలు చేపట్టి, అనంతరం తొమ్మిది రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు.



ఈ దీక్షలకు బిఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ, అంబేద్కర్ సంఘం, బీసీ జేఏసీ, ఓసీ జేఏసీ సహా పలు ప్రజాసంఘాల నాయకులు, కళాకారులు సంఘీభావం ప్రకటించారు.

జర్నలిస్టులకు న్యాయం చేస్తాం... ప్రణవ్ బాబు...శిబిరం వద్ద ప్రణవ్ బాబు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. అధికారులతో మాట్లాడి ఇళ్ల సమస్యను సానుకూలంగా పరిష్కరించేందుకు తాను పెద్దమనిషిగా చొరవ తీసుకుంటానని భరోసా ఇచ్చారు. తన మాటపై నమ్మకంతో ఆందోళన విరమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఘనముక్కుల హై స్కూల్ ను సందర్శించిన ట్రైనీ కలెక్టర్

వీణవంక, ప్రభాతవార్త:

వీణవంక మండలము లో నీ ఘనముక్కుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను విద్యార్థుల నమోదు సంఖ్య తగ్గడంతో జిల్లా విద్యాధికారి మూసి వేసేందుకు చర్యలు చేపట్టేందుకు,గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామస్థులు ప్రజావాణిలో ఫిర్యాదు,అంతేకాకుండా మూసివేతకు ఎలాంటి చర్యలు చేపట్టకూడదనే ఎ బి వి పి విద్యార్థులు నిరసన తెలపడముతో స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం ట్రైనీ కలెక్టర్ హరిప్రసాద్ ఆ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచన మేరకు పాఠశాలను పరిశీలించాన ని, వివరాలను కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా నమోదుకు కారణాలు అటు మోడల్ స్కూల్,ప్రైవేట్ పాఠశాల ఉండడంతో నమోదు తగ్గిందని గ్రామస్థులు ట్రైనీ కలెక్టర్ కు వివరించారు. గ్రామములో



హై స్కూల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు ,ఉపాధ్యాయులు, గ్రామస్థులతో పాటు సర్పంచ్ గాజుల శంకర్ కృషిచేస్తామని ,యధావిధిగా హై స్కూల్ ను కొనసాగించాలని ట్రైనీకలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్ .శోభారాణి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్,ఉప సర్పంచ్ అనిల్ రెడ్డి,మాజీ ఎంపిటిసి సంజీవ రెడ్డి,ప్యాక్ డైరెక్టర్ మధుసూదంరెడ్డి,రెవెన్యూ పరిశీలకుడు నర్సయ్య తో పాటు ఉపాధ్యాయులు ,గ్రామస్థులు పాల్గొన్నారు.

కమలాపూర్ మండలంలో పెండింగ్ లో 24 గ్రామాల సిసి రోడ్ల పనులు

రూ. 2.50 కోట్ల నిధులు విడుదల చేయాలని డిఆర్డిఓ కు సర్పంచుల వినతి

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలంలోని 24 గ్రామాల్లో మంజూరైన సిసి రోడ్ల పనులు నిధులు విడుదల కాక పెండింగ్ లో ఉండటంతో సర్పంచులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ. 2 కోట్ల 50 లక్షల విలువైన పనులకు సంబంధించి నిధులు ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాలని కోరుతూ సర్పంచులు వినతిపత్రం అందించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సమక్షంలో డిఆర్డిఓ కి సర్పంచులు ఈ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ..మండలంలోని 24 గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి చాలా నెలల క్రితమే అనుమతులు వచ్చాయని, పనులు కూడా ప్రారంభించామని అన్నారు. అయితే బిల్లులు విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు మధ్యలోనే ఆపేశారని, దీంతో గ్రామాల్లో రోడ్లు అసంపూర్తిగా ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు.వర్షాకాలం కావడంతో అసంపూర్తి రోడ్ల వలన రాకపోకలకు ఆటంకం కలుగుతోందని, వెంటనే పెండింగ్ నిధులు రూ. 2.50 కోట్లు విడుదల చేసి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజేష్, సర్పంచులు కుమ్మరి కుమార్, రవీందర్ రావు, చేరాల, కళ్యాణి, రాజు, ఓదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



చిన్నారులకు స్లేట్లు,పెన్సిళ్లను పంపిణీ చేసిన కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ గౌడ్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట పట్టణంలోని అంగన్‌వాడి పాఠశాలలో సోమవారం 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ గౌడ్ అంగన్‌వాడి విద్యార్థులు, చిన్నారులకు స్లేట్లు,పెన్సిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ మాట్లాడుతూ.. 6వ వార్డు ప్రజలందరికీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజల సహకారంతో తమకు తోచిన విధంగా అవసరమైన వారికి తమ వంతు సహాయ సహకారాలను ఎల్లవేళలా అందిస్తామని తెలిపారు.చిన్నారుల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ శారద, ఆయా, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

హుజురాబాద్/జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణ పరిధిలోని కేశవపురం కస్తూరిబా పాఠశాల సమీపంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో జమ్మికుంట పట్టణానికి 500 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించారని తెలిపారు. నిర్మాణాలు ముగింపు దశకు చేరుకుంటున్న సమయంలో ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించడంలో తీవ్ర జాప్యం చేస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెండింగ్ పనులకు లబ్ధిదారులకే నగదు ఇచ్చి నిర్మాణాలు పూర్తి చేయిస్తామని ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని, అధికారులు చెబుతున్న 240 ఇళ్లలో కేవలం 24 ఇళ్లు మాత్రమే స్వల్ప మరమ్మతులతో నివాసయోగ్యంగా ఉన్నాయని వివరించారు. మిగతా ఇళ్లు ఫౌండేషన్, పిల్లర్లు, జీ+1 దశల్లోనే నిలిచిపోయాయని, నిర్మాణ సామగ్రి ధ్వంసమై శిథిలావస్థకు చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ పీడీ క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించాలని, అసంపూర్తి ఇళ్లకు అవసరమైన నిధులు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేసిన తర్వాతే అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, కొలుగురి సురేష్, ఫిరోజ్, మైస రవి, పరశురామ్, శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు,వార్డు సభలు నిర్వహించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఈనెల 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణశ్రీతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, సంబంధిత బీఎల్ఓలు, చునావ్ పాఠశాల సభ్యులు సభల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సభల వద్ద ..ఫారం6, ఫారం7, ఫారం8 తదితర అవసరమైన ఫారాలను సిద్ధంగా ఉంచాలనితెలిపారు.గ్రామ సభ,వార్డు సభలో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని, జాబితాలో పేరు లేని అర్హత కలిగిన భారతీయ పౌరులను గుర్తించాలని సూచించారు. 01.10.2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే వారు ఫారం6తో పాటు డిక్లరేషన్ ఫారం, అవసరమైన ఆధారాలను సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేదా ఇతర వివరాల్లో తప్పులు, వ్యత్యాసాలు ఉన్నట్లయితే ఫారం8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు వివరించాలని అన్నారు. బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని తెలిపారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో సుమారు 10 వేల నోటీసులు జనరేట్ చేయాల్సి ఉందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో గంగయ్య,ఈ సెక్షన్ సూపరిండెంట్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల పట్టివేత

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

ఎస్సీ కాలనీ సమీపంలో సోమవారం పేకాట ఆడుతున్న సమాచారం మేరకు ఎస్సై సుధాకర్ తమ సిబ్బంది తో పాటు పేకాట స్థావరంపై దాడి చేసి 9 మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు పట్టుబడ్డ వారిలో . పాల మహేష్, తుండ్ల కిరణ్ . తాండ్ర మహేష్ .మార పల్లి అంజి .తాండ్ర రాకేష్ .రాచర్ల క్రాంతి .తాండ్ర రమేష్ నర్ర సదానం దం . అందె శ్రీకాంత్ లుగా వెల్లడించారు సంఘటన స్థలంలో 3,310 రూపాయల నగదు, ఐదు సెల్ ఫోన్లు, రెండు బైక్ లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

సింగరేణి కార్మికులతో కలిసి రాఖీ వేడుకలు: సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని ఆర్జీ1 సింగరేణి గనుల వద్ద విధులు నిర్వహిస్తున్న కార్మికుల మధ్య రాఖీ వేడుకలను ఆత్మీయంగా నిర్వహించినట్లు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి తెలిపారు. గనుల వద్దకు చేరుకున్న ఆమె, కార్మికులను పలకరించి రాఖీలు కట్టి, స్వీట్లు తిని పించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. .ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, నాయకులు కోడూరి రమేష్, బియ్యాల మహేందర్, పాకాల నరసింహారెడ్డి, బూడిద హర్ష, కొట్టే నరేష్, శ్రీనివాస్, చింతం అంజి, గంగరాజు, ఎల్తూరి సరితరాజయ్య, మీసవికాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు పెరుగుతున్న వరద ప్రవాహం

ఎగువ ప్రాంతాల నుంచి 6,244 క్యూసెక్కుల ఇన్

ఫ్లో16.89 టీఎంసీలకు చేరిన నీటి నిల్వ..

జలవనరుల శాఖ అధికారుల వెల్లడి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం క్రమంగా వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులోకి ప్రస్తుతం 6,244 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా, దిగువకు 406 క్యూసెక్కుల అవుట్ ఫ్లో కొనసాగుతున్నట్లు జలవనరుల శాఖ అధికారులు వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థం 20.17 టీఎంసీలు కాగా, వరద ప్రవాహం పెరగడంతో ప్రస్తుతం నీటి నిల్వ 16.89 టీఎంసీలకు చేరుకుంది. అలాగే ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 148 మీటర్లు కాగా, ప్రస్తుతం 146.80 మీటర్ల వద్ద నీటిమట్టం నమోదైంది. ఎగువన వర్షాల కారణంగా ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం రాగినేడు గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు 20 డ్యూయల్ డెస్క్ బెంచీలు, 40 స్పోర్ట్స్ యూనిఫామ్స్, 40 స్కూల్ బ్యాగులు, 10 సైకిళ్లు, 2 కంప్యూటర్ సిస్టమ్స్, ప్రింటర్ అందించారు. సతీష్‌ను గ్రామ సర్పంచ్ సోమకుమార్ శాలువాతో సన్మానించారు. . ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి సర్పంచ్ శోభారాణి విజయ్, కుర్మపల్లి సర్పంచ్ లక్ష్మి లింగయ్య, ఉప సర్పంచ్ సోనీ విజయ్, వార్డు సభ్యులు దండు చంద్రయ్య, పడాల వీరన్న, పడాల నరసయ్య, తాళ్ల లక్ష్మణ్, గుంటుకు సది, పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పౌష్టికాహారంతో కూడిన మధ్యా హ్న భోజనం అందేలా చూడటం అందరి బాధ్యత అని కాపులపల్లి ఉప సర్పంచ్, జిల్లా ఉపసర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి గాజుల ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. గ్రామంలోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు మెంబర్ ఎల్లంకి లాస్య స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా వచ్చే స్కూల్ బ్యాగులు ప్రభుత్వ షెడ్యూల్డ్ కులముల బాలుర వసతి గృహ వార్డెన్ సత్యనారాయణ సోమవారం విద్యార్థులకు అందజేశారు ఈ ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వం స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది రమేష్ శ్రీనివాస్ రమేష్ పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన ఏ.ఫాతిమా 30 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, తమకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా అవసరమైన చర్యలు తీసుకోవాలని పీడీ హౌసింగ్‌కు సూచించినట్లు పేర్కొన్నారు. పాలకుర్తి మండలం ఎలుకలపల్లి గేటు గ్రామానికి చెందిన ధర్మపురి శిరీష ఏఎన్ఎం పూర్తి చేశానని, తనకు కాంట్రాక్ట్ లేదా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉపాధి కల్పించాలని కోరగా వారధికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన బర్ల బాపు సర్వే నంబరు 119 లోగల 2 ఎకరాల 25 గుంటల వ్యవసాయ భూమికి పట్టా ఇప్పించాలని దరఖాస్తు ఇవ్వగా ముత్తారం తహసిల్దార్ విచారణ చేసి రిపోర్టు సమర్పించవలసిందిగా సూచించినట్లు వివరించారు. బండారికుంట గ్రామానికి చెందిన నేరెళ్ల లత వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా అర్హత మేరకు నూతన పెన్షన్ మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సూచించినట్లు చెప్పారు.



ప్రజల సమస్యలు తీర్చేందుకే ప్రజావాణి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

మ్తండల ప్రజల సమస్యలు తీర్చేందుకే ప్రజావాణి ఏర్పాటు చేసిందని ఎంపీడీవో సురేందర్ కుమార్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆరు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. .ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా అధికారులు పనిచేయాల న్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాముడు సూపర్ అండ్ శ్రీధర్ సీనియర్ అసిస్టెంట్ రంగు రవి జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కేంద్రంలోని ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేనా శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ సమావేశంలో మాట్లాడుతూ సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరిగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణకు నిజాం సర్కార్ స్వాతంత్రం ప్రకటించకుంటే కమ్యూనిస్టు పార్టీగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చి నిజాం పాలన నుండి తరిమి కొట్టిందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి, కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి ప్రజా చైతన్య యాత్ర కొనసాగిందని అన్నారు. బిజెపిని హటావో దేశ్ కి బచావో అనే నినాదంతో సెప్టెంబర్ 1న ఢిల్లీ రామ్‌లీలా మైదాన్‌లో జరగబోయే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గోసిక మోహన్, తాండ్ర సదానందం, కే.కనకరాజ్, కడారి సునీల్, మార్కపురి సూర్య పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు పారిశుద్ధం, తాగునీరు, వీధి దీపాల సేవలు అందిస్తూ ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తు న్నారని, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సీపెల్లి రవీందర్, ఎండి ఖాజా డిమాండ్ చేశారు. సోమవారం (డిపిఓకి వినతి పత్రం సమర్పించిన అనంతరం వారు మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్మికులపై భారాన్ని పెంచుతున్న మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 రూపాయలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అధికారుల వేధింపులు అరికట్టి రక్షణ కల్పించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించాలని కోరారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉధృత పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులుఅశోక్, సాతరా జు ల గంగాధర్, ఈ. శంకర్, జె. నర్సయ్య, దూడ దుర్గ య్య, ఎల్తూరి లక్ష్మి,శంకరమ్మ, మోనిక, లక్ష్మి, భూమమ్మ, దూడ ఎల్లమ్మ పాల్గొన్నారు.

అయోధ్యనగర్‌లో ఎన్ ఐ ఏ ఆకస్మిక తనిఖీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం పట్టణంలోని అయోధ్యనగర్‌లో ఎనఐఏ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సోమవారం దంత వైద్యుడు ఆయుబ్ ఖాన్ నివాసంలో ఈ సోదాలు చేపట్టారు. ఆయుబ్ ఖాన్ కుమారుడు, ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థి ముజామిల్‌ను విచారించారు. తనిఖీల్లో భాగంగా సదరు విద్యార్థికి చెందిన ల్యాప్‌టాప్‌తో పాటు మొబైల్ ఫోన్‌ను అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ వ్యవహారానికి సంబంధించిఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులతో కలిసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం. స్వాధీనం చేసుకున్న డిజిటల్ పరికరాల్లోని డేటాను పరిశీలించిన అనంతరం కేసులోని పూర్తి వివరాలు వెలుగులోకి రానున్నాయి.

చొప్పదండి మార్కెట్ చైర్మన్ పదవిపై పోటీ తీవ్రం

- రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో క్రియాశీలకంగావ్యవహరించే వారికే అవకాశాలు
- జనరల్ స్థానంలో చైర్మన్ పదవి ఎవరిని వరించేనో

చొప్పదండి,ప్రభాతవార్త:







జిల్లాలో పేరొందిన వ్యవసాయ మార్కెట్లలో చొప్పదండి మార్కెట్ కు ప్రత్యేక స్థానం ఉంది. ఆదాయంలో జిల్లాలోనే రెండవ స్థానంలో కొనసాగుతున్న చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి పోటీ తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ మేరకు గత పాలకవర్గం గడువు ముగిసిన నేపథ్యంలో నూతనంగా చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనరల్ స్థానం కావడంతో మరింత పోటీ నెలకొంది. మరో ప్రక్క చొప్పదండి నియోజకవర్గం లోని ప్రధాన నామినేటెడ్ పదవి కావడంతో ఈ చైర్మన్ పదవిపై ఉత్కంఠ నెలకొంది. ఈ పోటీ తీవ్రత ఎంపిక విషయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కత్తిమీద సాములా తయారయింది. ముఖ్యంగా జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మార్కెట్ కమిటీ, మాజీ సింగిల్ విండో చైర్మన్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల గంగయ్య చైర్మన్ పదవి ఆశిస్తున్నారు. సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు, కరడుగట్టిన కాంగ్రెస్ వాది, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి మార్కెట్ చైర్మన్ పదవిని ఆశిస్తున్నాను. సీనియర్ నాయకులు, రెండుసార్లు వార్డు సభ్యులు, మండల బీసీ సెల్ అధ్యక్షులు, రెండుసార్లు కౌన్సిలర్, జిల్లా అధికార ప్రతినిధి, బలమైన నాయకుడు పై గెలిచిన సత్తా కలిగిన కొట్టె అశోక్ కూడా చైర్మన్ పదవిపై ప్రయత్నాల్లో కొనసాగుతున్నారు. సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న చొప్పదండి చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. రెండుసార్లు చొప్పదండి మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా వ్యవహరించడం, మండలంలో ప్రజలతో మంచి సత్సంబంధాలు కొనసాగిస్తూ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటూ ముందుకెళుతున్న మునిగాల చందు చొప్పదండి మార్కెట్ చైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. సీనియర్ నాయకులు, చొప్పదండి మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ కూడా చైర్మన్ పదవిపై ప్రయత్నాల్లో ఉన్నారు. వీరితోపాటు మరి కొంతమంది కూడా చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో జనరల్ స్థానం కావడంతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చైర్మన్ పదవిని కేటాయించడంలో ఇబ్బందికరంగానే మారింది. ఈ నేపథ్యంలో చైర్మన్ పదవిని ఆశిస్తున్న పలువురు ఇప్పటికే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వద్ద వారి ప్రతిపాదన ఉంచారు. అయితే ప్రస్తుతం పదవుల్లో ఉన్న వారు, పదవుల్లో




లేని వారిపైనే ఎమ్మెల్యే దృష్టి సారించి నట్లు తెలిసింది. కాంగ్రెస్ పరిపాలన మిగిలింది రెండేళ్లు మాత్రమే ఉండటంతో ప్రస్తుతం నియమించే చైర్మన్ రాబోయే ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించే అవకాశం ఉన్నందున, మండలంలో అలాంటి క్రియాశీలక పాత్ర పోషించే బలమైన అభ్యర్థికి చైర్మన్ పదవిని కట్టబెట్టి, మరింత పార్టీని బలోపేతం వైపు తీసుకెళ్లే వారిపైనే ఆలోచనలో ఎమ్మెల్యే ఉన్నట్లు తెలిసింది. అయితే కొందరికి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దుల శ్రీధర్ బాబుల ఆశీస్సులు ఉన్నట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో చైర్మన్ పదవి మంత్రుల ప్రభావం ఉండే అవకాశం ఉన్నట్లు ప్రచారం కొనసాగుతుంది. కానీ చైర్మన్ పదవిని కేటాయించడంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దే క్రియాశీలక పాత్ర ఉండటంతో మంత్రులు సైతం మొదటి నుంచి చొప్పదండి నామినేటెడ్ పదవుల విషయంలో చొరవ చూపటం లేదన్న ప్రచారం కూడా ఉంది. రెండేళ్లలో అసెంబ్లీ ఎన్నికలు ఉండనున్నందున మండలంలో ప్రజలతో మంచి సత్సంబంధాలు కొనసాగిస్తూ ఓటు బ్యాంకు ను పెంచే నాయకుడిని ఎంపిక చేసే పనిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆశీస్సులు ఎవరిపై ఉంటాయో వేచి చూడాల్సిందే.

కాళేశ్వరం నీళ్లతోనే రైతులకు ఊరటని ఇప్పటికైనా తెలుసుకో రేవంత్ రెడ్డి

- ఇకనైనా కాళేశ్వరంపై కుట్రలు మానుకో
- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి,ప్రభాతవార్త:



కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు అద్భుతంగా ఉన్నాయని కేంద్ర జలవిద్యుత్ పరిశోధన సంస్థ తేల్చిచెప్పిన నేపథ్యంలో ఇంతకాలం విషం చిమ్మినందుకు లెంపలేసుకోవాలని చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ రెండు బ్యారేజీల్లో ఎలాంటి నాణ్యతా లోపం లేదని, కాంక్రీట్ క్వాలిటీ పరీక్షలు జరిపి సి డబ్ల్యూ పి ఆర్ ఎస్ ఇచ్చిన సర్టిఫికేట్ ను చూసైనా బుద్ధితెచ్చుకోవాలన్నారు. అన్నారం, సుందిల్ల బ్యారేజీ లోని అన్ని పియర్స్ వందకు వందశాతం అత్యంత పటిష్టంగా ఉన్నా, ఇంతకాలం వాటిపై బురద జల్లినందుకు ముక్కు నేలకు రాసి తెలంగాణ రైతన్నగానికి, సమాజానికి క్షమాపణ చెప్పాలన్నారు. మేడిగడ్డలో ఏడో బ్లాక్ లో మినహా మిగిలిన బ్లాకుల్లో ఎలాంటి నాణ్యతా సమస్యలు లేవని సి డబ్ల్యూ పి ఆర్ ఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ ఇచ్చిన రిపోర్టుతోనైనా కళ్లుతెరిచి మిగతా వాటికి రిపేర్లు పూర్తి చేసి రిజర్వాయర్లలో నీళ్లు నింపాలని అన్నారు. నీటిని ఎత్తిపోయ వద్దని తామెప్పుడూ చెప్పలేదని ఇటీవలే ఎన్డీఎస్ఏ మీ కుతంత్రాలను బట్టబయలు చేసినా మీకు సోయి రాలేదని, ఇప్పుడు సి డబ్ల్యూ పి ఆర్ ఎస్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలోనైనా రైతుల పొలాలు ఎండబెడుతున్న పన్నాగాలకు స్వస్తిపలకలనీ, ఇకనైనా రెండున్నరేళ్లుగా పాత బాసుకు దోచిపెడుతున్న గోదావరి జలాలను కన్నేపల్లి పంపు హౌజ్ నుంచి ఎత్తిపోసి పాప ప్రక్షాళన చేసుకొని, ఇప్పటికీ నమ్మి ఓటేసిన రైతులను నట్టేట ముంచే రాక్షస విధానాలు కొనసాగిస్తే, తెలంగాణ చరిత్రలో శాశ్వతంగా రైతుద్రోహిగానే మిగిలిపోతావ్ అని హెచ్చరించారు.

శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏఎస్ఐ శ్రీనివాస్ బర్త్ వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త:



తెలంగాణ శ్రీనివాస సేవాసంస్థ ఆధ్వర్యంలో సోమవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు లో అవుట్ పోస్ట్ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న చిలుక శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, రాయికల్ ,కొడిమ్యాల తదితర మండలాల నుండి 35 మంది శ్రీనివాస్ పేరు గల మిత్ర బృందం కొండగట్టుకు చేరుకొని ఏ ఎస్ ఐ శ్రీనివాస్ బర్త్డే సందర్భంగా, వాటర్ మిలన్ కట్ చేసి, శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణం చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు, విధి నిర్వహణలో సమర్థవంతంగా సేవలందిస్తూ, మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న శ్రీనివాస్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు, కార్యక్రమంలో శ్రీనివాస సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాసరెడ్డి మిత్ర బృందం పాల్గొన్నారు, కాగా అంతకుముందు కొండగట్టు ఆలయంలో శ్రీ స్వామివారి సన్నిధిలో జన్మదినం సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలతో ఆశీర్వచనం అందించారు.

చొప్పదండి వార్త



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

- మునిసిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:



పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు సోమవారంచొప్పదండి పట్టణంలోని 8వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమం 8వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెరుమాండ్ల మానస గంగయ్య, మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది హాజరై మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వారు పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిర్మించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

మల్యాల లో బాంబు డిటెక్షన్ టీం డాగ్ స్క్వాడ్ తనిఖీలు

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండల కేంద్రం లో సోమవారం పోలీసులు పలు దుకాణాలు, బస్టాండ్, అనుమానాస్పద పరిసరాలలో బాంబు డిటెక్షన్టీం, డాగ్ స్క్వాడ్ తో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు, ప్రజల ఆరోగ్యానికి సమాజానికి హాని చేసే నిషేధిత గంజాయి,మత్తు పదార్థాల నివారణ చర్యలలో భాగంగా పోలీసులు ఆకస్మికంగా పట్టణంలో ఈతనిఖీలు నిర్వహించారు,(పజాభద్రత శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు యువత మత్తుపదార్థాల వ్యసనం కు లోను కాకుండా అక్రమ రవాణాను అరికట్టడం తో పాటు ప్రజలు వీటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందజేయాలని ఈ సందర్భంగా మల్యాల ఎస్ఐ సందీప్ కోరారు.

చొప్పదండిలో ఆటోల బంద్ విజయవంతం

చొప్పదండి,ప్రభాతవార్త:



రాష్ట్ర ఆటో యూనియన్ల నందు పిలుపుమేరకు సోమవారం చొప్పదండి పట్టణంలో భారత మినీ దోర్ ఆటో యూనియన్, డ్రైవర్లు సంపూర్ణంగా బంధును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు యమ తిరుపతి, అధ్యక్షులు పాలూరి ప్రసాద్, ఉపాధ్యక్షులు రేగుల సతీష్, కోశాధికారి లంక రవి, కార్యదర్శి పోగుల రమేష్, సభ్యులు చొక్కాళ్ల లక్ష్మణ్, గంగరాజు, ఏగోలపు రాజు, భీమయ్య, శంకరయ్య, రమేష్, కుమార్, రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

అధిక వర్షాలతో పత్తి పంటకు దెబ్బ : ఎదుగుదల మందగించడంతో రైతుల్లో ఆందోళన

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో పత్తి పంటకు అధిక వర్షాలు ప్రతికూలంగా మారాయి. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పత్తి చేలలో నీరు నిలిచిపోవడంతో మొక్కల ఎదుగుదల మందగించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ఈ దశలో పత్తి మొక్కలు ఏపుగా పెరిగి పూత, కాయ దశకు చేరుకోవాల్సి ఉండగా, ప్రస్తుతం ఆశించిన స్థాయిలో పెరుగుదల కనిపించడం లేదని చెబుతున్నారు.

పాలాల్లో నీరు నిలవడంతో ఇబ్బందులు : భారీ వర్షాల కారణంగా పత్తి చేలలో అధిక తేమ ఏర్పడటంతో మొక్కల వేర్లకు గాలి అందకపోవడంతో పాటు వేరుకుళ్లు, ఇతర తెగుళ్లు సోకే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో పంట మరింత దెబ్బతినే అవకాశం ఉందని అంటున్నారు.

పెట్టుబడులు పెరిగినా.. దిగుబడిపై సందేహాలు: పత్తి సాగు కోసం ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చుల రూపంలో రైతులు భారీగా పెట్టుబడి పెట్టారు. తీరా కీలకమైన దశలో వర్షాలు పంట ఎదుగుదలను దెబ్బతీయడంతో దిగుబడిపై నమ్మకం సన్నగిల్లుతోంది. పంట దిగుబడి తగ్గితే పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి ఉండదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పంటను పరిశీలించి సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి: అధిక వర్షాల ప్రభావంతో పత్తి పంటలో తలెత్తుతున్న సమస్యలను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. పొలాల్లో నిలిచిన నీటిని తొలగించడం, అధిక తేమతో వచ్చే తెగుళ్లను నివారించడం, పంటకు అవసరమైన మందుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.వర్షాలు ఇదే విధంగా కొనసాగితే పత్తి పంటపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి పంట పరిస్థితిని అంచనా వేసి తగిన సలహాలు, అవసరమైన సహాయాన్ని అందించాలని వారు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో నాలుగుకు చేరిన మృతుల సంఖ్య : రుద్రంగి లో విషాదఛాయలు

రుద్రంగి, ప్రభాతవార్త :

గత శనివారం రాత్రి రాజన్న సిరిసిల్ల జిల్లా చందూర్తి మండలం లింగంపేట శివారులోని పెద్దమ్మ ఆలయ సమీపంలో కారు అదుపు తప్పి బొల్తా కొట్టడంతో రుద్రంగి గ్రామానికి చెందిన ఆరుగురుకి తీవ్రగాయలు కాగా వేములవాడ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ హసీనా, షాదుల్లా దంపతులు శనివారం రాత్రి మృతి చెందగా.. తీవ్ర గాయాలపాలైన హసీనా అనే మహిళ ఆదివారం రాత్రి మృతి చెందగా చిన్నారి రిమ్సా సోమవారం ఉదయం మృతి చెందడంతో రుద్రంగి లో తీవ్ర విచాదఛాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు చందూర్తి లో జరిగే వివాహ వేడులకు వెళ్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం జరిగి నలుగురు మృతి చెందడం గ్రామ ప్రజలను కలిసి వేసింది.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం ,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మృతులకు నివాళు అర్పించిన

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

చందుర్తి మండలం లింగంపేట గ్రామ పరిధిలో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మృతి చెందిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన షాదుల్లా కుటుంబం వివాహ వేడుకకు హాజరయ్యేందుకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన రక్తసంబంధీకులు నలుగురు మృతి చెందారు. ప్రమాదంలో షాదుల్లాతో పాటు ఆయన భార్య హసీనా, మరో హసీనా, పదో తరగతి చదువుతున్న చిన్నారి మృతి చెందడం బాధాకరమని విప్ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో ఒక్కొక్కరుగా మృతి చెందారని తెలిపారు. వేములవాడ పట్టణంలోనీ ఏరియా ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బిగితే పరామర్శించి, ఓదార్చారు.



మృతదేహాలకు నివాళి అర్పించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందజేస్తామని తెలిపారు.. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు ముందు, వెనుక సీట్లలో ఉన్నప్పటికీ సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు. రాష్ట్ర పోలీసు శాఖ ప్రయాణికుల భద్రత పై అవగాహన కల్పించడానికి అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించిందని తెలిపారు.ఇంటి నుంచి బయలుదేరిన ప్రతి ఒక్కరూ తమ కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకుని సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం: శోక సంద్రంలో మునిగిపోయున భాదిత కుటుంబాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తనయుడు ఆది కార్తిక్ రూ. 50 వేల రూపాయల ఆర్థిక సహాయన్ని అందించి భాదితులకు అండగా నిలిచారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం చాలా భాదకరమని అన్నారు.

అధ్వానంగా మర్రిగడ్డ ఎన్గల్ రహదారి : ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

చందుర్తి: ప్రభాతవార్త :

చందుర్తి మండలం ఎన్గల్, మర్రిగడ్డ రహదారి అధ్వానంగా మారడంతో ఈ రహదారి గుండా ప్రయాణించేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగు కిలోమీటర్ల రహదారి తారు లేచి గుంతల మయంగా మారడంతో ద్విచక్ర వాహనాలు వెళ్లడం కూడా ఇబ్బందిగా మారింది. ప్రతి సంవత్సరం వర్షాకాలం వానలకు గుంతలలో నీళ్ళు చేరడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారి నిర్మాణం చేపట్టాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ రహదారిలో రెండు కల్వర్టులు ఉండగా అట్టి కల్వర్టులు కూడా శీతలావస్థకు చేరాయి. ఈ తారు రోడ్డు గుంతల మయంగా మారడంతో యువకులు శ్రమదానం తో మట్టితో గుంతలను పూడ్చారు. వర్షానికి గుంతలలో మట్టి కొట్టుకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. నాలుగు కిలోమీటర్ల పంచాయతీ రహదారి నిర్మాణానికి ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది



శ్రీనివాస్ రెండున్నర కోట్ల రూపాయలను మంజూరు చేసినప్పటికీ టెండర్ ప్రక్రియ పూర్తికాక పోవడంతో సమస్య ఇలాగే ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం.అధికారులు స్పందించి ఎన్గల్ మర్రిగడ్డ రహదారి నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో పశు వైద్యశాలలో మూత్రశాలలు. మరుగుదొడ్ల నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మూడు కాల్వర్టుల నిర్మాణానికి 15 లక్షల రూపాయలు మంజూరైనట్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గసికంటి ప్రభాకర్ తెలిపారు. గ్రామంలో అభివృద్ధి పనులకు 17 లక్షల రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పసుల ప్రణయ్‌కుమార్,లాండే తిరుపతి. ఎదురుగట్ల అజయ్ నాయకులు ఎనగంటి శంకర్,లాండే సత్తయ్య,లింగంపల్లి హన్మంతు,బోరుగాయ లింగయ్య, లింగంపల్లి సత్తయ్య, పల్లి ప్రశాంత్, రేగుల నారాయణ, గడ్డం దేవయ్య,మెండే రాజయ్య.పసుల సుధాకర్.గొర్రె సంతోష్.చేను అంజయ్య పాల్గొన్నారు.

వేములవాడ వార్త

ప్రజావాణికి స్పందన కరువు

– దరఖాస్తుదారులు రారు అధికారుల సమయం వృధా

చందుర్తి ,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమానికి స్పందన కరువైంది. చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరైనప్పటికీ దరఖాస్తులు రాకపోవడంతో అధికారులు మూడు గంటలపాటు కార్యాలయంలోనే కూర్చున్నారు. గతవారం ప్రజావాణి రెండు దరఖాస్తులు రాగా ఈ ప్రజావాణికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. మండల స్థాయి అధికారులు ప్రజావాణిలో ఉండడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు అధికారుల కోసం వేచి చూశారు. ముఖ్యంగా వైద్యాధికారి. వ్యవసాయ అధికారి ప్రతిరోజు సేవలందించడంలో బిజీగా ఉంటారు. ఈ అధికారులను ప్రజావాణికి పంపడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు. వ్యవసాయ అధికారి కార్యానికి వచ్చే రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏది ఏమైనా మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణికి ఆశించిన స్థాయిలో స్పందన లభించడం లేదు.

శ్రీ బద్ధి పోచమ్మ ఆలయంలో ఈవో తనిఖీలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ బద్ధి పోచమ్మ ఆలయంలో ఈవో ఎల్.రమాదేవి సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. క్యూలైన్లు, సిసి రోడ్ల వద్ద ఏర్పాటు చేసిన షెడ్లను పరిశీలించారు. హోంగార్డులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది ఎవరినీ ఎగ్జిట్ ద్వారం గుండా లోపలికి అనుమతించవద్దని, కేవలం నిర్ణీత ప్రవేశ మార్గం ద్వారానే క్రమపద్ధతిలో భక్తులను పంపించాలని స్పష్టం చేశారు. ఆలయ ప్రాంగణంలో పట్నం వేసుకునే భక్తులను కలిసి సిబ్బంది ఎవరైనా అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా భక్తుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆలయంలో ఎక్కడైనా భక్తులను డబ్బులు అడిగినట్లు తెలిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈవో వెంట ఏఈఓ లక్ష్మణ రావు, సీనియర్ అసిస్టెంట్ శ్యామ్, జూనియర్ అసిస్టెంట్ లింగయ్య, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, ఇతర ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

– యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరిశెట్టి భూమిరెడ్డి

బోయిన్‌పల్లి ,ప్రభాతవార్త :

బోయిన్ పల్లి మండలం లో యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరి శెట్టి భూమిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్తులో మనుగడ సాధ్యమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు యువత ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తెలిపారు. ఆయన వెంట పలువురు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రతి పేద విద్యార్థి ఆకలి తీర్చడమే ప్రజా ప్రభుత్వం కృషి: శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త :

ప్రతి పేద విద్యార్థి ఆకలి తీర్చడానికి ప్రజా ప్రభుత్వం అన్ని విధాల ఘనంగా ఉందని విద్యార్థుల ఆకలి తీర్చి విద్యారంగంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంథనిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అల్పాహారాన్ని తయారు చేసే విధానాన్ని మంత్రికి వివరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యానికి, పోషకాహారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి శుభ్రమైన, పరిశుభ్రమైన వాతావరణంలో తయారుచేసిన నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని, అల్పాహారాన్ని అందించడమే లక్ష్యంగా ఈ సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం పథకం నిర్వహణ బాధ్యతలు చేపట్టిన హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులకు మంత్రి శ్రీధర్ బాబు అభినందన తెలిపారు. ఆహార నాణ్యత, శుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని, మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని విద్యార్థులకు సమయానికి అందించాలని అన్నారు. పిల్లల ఆరోగ్యమే ప్రభుత్వానికి ముఖ్యమని, ఆహార తయారీలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఈ ఆధునిక వంటశాల ద్వారా మంథని నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు పెద్దపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో కళాశాల విద్యార్థులకు వేడి వేడి, నాణ్యమైన అల్పాహారాన్ని సరఫరా





కానుందని, దీనివల్ల విద్యార్థుల హాజరు శాతం, ఆరోగ్య ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని మంత్రి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు, హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ స్వామీజీ ప్రెసిడెంట్ సత్య గౌరచంద్రదాస ప్రభుజీ, సీఈవో కౌంతేయదాస ప్రభుజీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ చైర్మన్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి తో పాటు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం:దుద్దిళ్ల

రామగిరి ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.సోమవారం కమాన్ పూర్ మండలంలో రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభించారు. రాజపూర్ నుండి మంగపేట వెళ్లే రహదారిలో బండల వాగుపై మూడు కోట్ల 70 లక్షలతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను శంకుస్థాపన చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని తెలిపారు. మంజూరైన నిధులను సకాలంలో వినియోగిస్తూ



పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. భూ భారతి ద్వారా భూ రికార్డులను ప్రక్షాళన చేసి, ప్రజలకు పార దర్శకంగా భూ సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని భూ రికార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడంతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా అధికారులు సమగ్రంగా పనిచేయాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయం ప్రజలకు మెరుగైన సేవలు అందించే కేంద్రంగా పనిచేయాలని మంత్రి సూచించారు.కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఆర్డిఓ సురేష్, తహసిల్దార్ వాసంతి, గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు సింగిల్ విండో చైర్మన్ ఇనుగంటి భాస్కరరావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, సర్పంచులు గుమ్మడి శ్రీనివాస్, బొంగోని సదయ్య గౌడ్ , షీలారపు మల్లయ్య, బంగారు కళ్యాణి మహేష్, పొన్నగంటి కుమార్, కాంగ్రెస్ నాయకులు పిల్లి శేఖర్, అంబీరు శ్రీనివాస్, ఇనగంటి రామారావు, గొల్లపల్లి శంకర్ గౌడ్, లల్లు, ఉప సర్పంచులు, సోయల్, అంబీరు రాజేందర్, సతీష్, రాజ మహేందర్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

33/11కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభం

మంథని ప్రభాతవార్త :

మండలంలోని గంగాపురి వద్ద రూ.2.55 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను సోమవారంజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమాన్ని అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.మంథని ప్రాంతంలో విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు గంగాపురి వద్ద ఏర్పాటు చేసిన 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ విద్యుత్ సబ్‌స్టేషన్ ద్వారా ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కరించాలని, వ్యవసాయ రంగానికి అవసరమైన విద్యుత్ సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మంథని మున్సిపల్ చైర్మన్



శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, స్థానిక కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు, ఆర్డిఓ సురేష్, తహసిల్దార్ ఆరిఫ్ ఉద్దీన్ తో పాటు, ప్రజాప్రతినిధుల, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కల్వచర్లలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

రామగిరి ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరానికి విశేషణ స్పందన లభించింది. విశ్రాంత సింగరేణి డిప్యూటీ జనరల్ మేనేజర్ నూక రమేష్ స్వగృహం నందు కార్యక్రమం నిర్వహించగా అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర వైద్య విభాగం కోఆర్డినేటర్ భాస్కరరావు, జిల్లా బాధ్యులు వెంకట స్వామి, జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ హనుమంతరావు, కల్వచర్ల సర్పంచ్ శారద కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ శిబిరంలో మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పురుషులకు నోటి క్యాన్సర్ సంబంధిత పరీక్షలు నిర్వహించబడ్డాయి. 53 మంది మహిళలు, 63 మంది పురుషులు మొత్తం 116 మంది గ్రామస్తులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

మంథని వార్త



మాజీ ఉపసర్పంచ్ కుటుంబానికి మధు పరామర్శ

మంథని ప్రభాతవార్త :

మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ ను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సోమవారం విమర్శించారు.గత నెల 25న అనారోగ్యంతో సతీష్ అమ్మ ఇనుముల గౌరమ్మ మృతి చెందగా నెల మాసికం సందర్భంగా ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా గౌరమ్మ మృతికి గల కారణాలు తెలుసుకొని ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, తో పాటు మంథని బి. ఆర్. ఎస్. నాయకులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబుకు రాఖీ కట్టిన అనిత రాజు

రామగిరి ప్రభాతవార్త

కమాన్ పూర్ మండలం జూలపల్లి మాజీ సర్పంచ్ వైనాల అనిత రాజు సోమవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు రాఖీ కట్టారు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ముందస్తు రాఖీ కట్టారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా భాగంలో రాఖీ పౌర్ణమి కి ముందు వైనాల అనిత గత పది సంవత్సరాలుగా మంత్రి శ్రీధర్ బాబుకు రాఖీ కట్టడం జరుగుతుంది. అనంతరం మంత్రి శ్రీధర్ బాబుకు స్వీట్లు తినిపించారు. వీరితోపాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ కు, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావుకు, మాజీ ఎంపీపీ కోలేటి మారుతికి స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ కు తదితరులకు రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిలిశేఖర్, గాండ్ల మోహన్, బోలెపల్లి శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మేకల మార్కెట్ లో బురద నివారణకు చర్యలు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని మేకల మార్కెట్ లో బురద నివారణకు కంకర చిప్స్ పోయించడం జరిగింది. భారీ వర్షానికి మేకల మార్కెట్ బురదమ యమైయిందనియజమానులు సోమవారం సర్పంచ్ పల్లె. ప్రతిమ పీవీరావు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పలు ట్రాక్టర్ ట్రిప్ ల కంకర చిప్స్ ను బురద కాకుండ పోయించడం జరిగింది. బుధవారం మేకల మార్కెట్ లోని మైసమ్మ దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమం లో మేకల మార్కెట్ సంఘము నాయకులు ఒగ్గె.సురేష్,ఓగ్గె. సదయ్య, బనుక.అంజి,బత్తిని ఐలయ్య పాల్గొన్నారు.

మొక్కులు తీర్చే వరాల దేవుడు ఆదివారా స్వామి

రామగిరి ప్రభాతవార్త

భక్తుల మొక్కులు తీర్చే వరాల దేవుడు ఆదివారహ స్వామి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. శ్రీధర్ బాబును ఆలయ చైర్మన్ ముస్యాల దామోదర్ ఆలయ ఈవో కొసన్న కాంతారెడ్డి, ఆలయ అర్చకులు కల్వకుంట్ల వరప్రసాద్ లు పూర్ణ కుంభాభిషేకంతో మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించారు. అభిషేకం పూజలను నిర్వహించారు. ఆలయానికి రోడ్డు అసంపూర్తిగా ఉందని ఆలయ చైర్మన్ ముస్యాల దామోదర్ తోపాటు ఆలయ ఈవో కాంతారెడ్డి ,డైరెక్టర్లు తీగల రాజయ్య, పిల్లి రాజు, శ్రీనివాస్ గౌడ్, బూస శ్రీనివాస్ గౌడ్, తిమ్మరాజు గిరిజ, బొజ్జ సతీష్, చాట్ల రాయమల్లు గాజుల శ్రీనివాస్ కుందారపు శంకర్ తాళ్ల భాగ్యలక్ష్మి అన వీణ శ్యామలలు రోడ్డు అసంపూర్తిగా ఉందని తమ దృష్టికి తేగా వెంటనే 90 లక్షల వ్యయంతో రోడ్డు పనులు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వర్,నాయకులు రెబల్ రాజు, కోలేటి మారుతి, పిల్లి శేఖర్, బొల్లెపల్లి శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులతో సులభంగా రేషన్ సేవలు

రామగిరి ప్రభాతవార్త

స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా అందనున్నాయని పన్నూరు గ్రామ సర్పంచ్ చిందం మహేష్, కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారదకు మారస్వామి, బేగంపేట గ్రామ సర్పంచ్ మంథని చంటి అన్నారు. రామగిరి మండలం, పన్నూరు ,కల్వచర్ల, బేగంపేట గ్రామపంచాయతీ కార్యాలయల ఆవరణలో సోమవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు.

మండల సర్వేయర్ లేక ఇబ్బందులు

14 నెలలుగా పడిగాపులు

ప్రజావాణి లో చుక్క గంగారెడ్డి పిర్యాదు.



బుగ్గారం ప్రభాతవార్త బుగ్గారం మండలానికి సర్వేయర్ లేక తనతో పాటు మండలంలోని అనేక మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. వెంటనే మండల సర్వేయర్ ను నియామకం చేసేలా చూసి ఎఫ్ లైన్ ఫిటిషన్ ద్వారా చలాన్ చెల్లించిన రైతులందరి భూములకు కొలతలు నిర్వహించి, చట్టబద్ధంగా హద్దు రాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు స్పందించి రైతుల ఇబ్బందులను తొలగించాలని సోమవారం బుగ్గారం మండల ప్రజా వాణిలో చుక్క గంగారెడ్డి మండల నోడల్ అధికారి అయిన ఎంపిడివో యం. సుమంత్ ను కోరారు.తన వ్యవసాయ భూముల సర్వే కై మీ సేవ ఆన్ లైన్ లో ఎఫ్ లైన్ ఫిటిషన్ ద్వారా చలాన్ చెల్లించి 14 నెలలు గడుస్తున్నా సర్వేయర్ లేక తన భూమి సర్వే జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనేక మంది రైతులు గత కొన్ని ఏండ్లుగా సర్వేయర్ కోసం ఎదిరి చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వెంటనే మండల సర్వేయర్ ను కేటాయించి తన భూములతో పాటు మండలంలోని వివిధ గ్రామాల బాధిత రైతుల భూములు సర్వే చేసి సమస్యలు తొలగించాలని ఆయన కోరారు. అలాగే మండలంలో అనేక శాఖల అధికారుల పోస్టులు కూడా ఖాళీగా ఉండడం వలన సరైన సేవలు అందక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చుక్క గంగారెడ్డి విలేఖరులకు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గా ఉన్న తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెంటనే స్పందించి బుగ్గారం మండలంలో ఖాళీగా ఉన్న అధికారుల, ఉద్యోగస్తుల పోస్టులను భర్తీ ద్వారా నియమించి మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన కోరారు. కాగా సోమవారం జరిగిన బుగ్గారం మండల ప్రజావాణి వేదికలో స్థానిక తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపివో బింగి సురేష్ లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జీమా ఆధ్వర్యంలో ఒగ్గు కళాకారుడికి ఘన సత్కారం

గొల్లపల్లి, ఆగస్టు 24 (ప్రభాతవార్త):



జానపద కళారూపమైన ఒగ్గు కథను పరిరక్షిస్తూ, ఒగ్గు కళాకారులకు గుర్తింపు తీసుకొస్తున్న మండలంలోని గోవిందుపల్లి గ్రామానికి చెందిన కాల్వ పెద్దరాజయ్య యాదవ్‌ను ఆదివారం జీమా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు.హైదరాబాద్‌లోని జీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మీడియా ఆర్ట్స్ (జీమా) ఆధ్వర్యంలో ఒగ్గు కథ యూనివర్స్-2025 ఆనర్స్, ప్రపంచ జానపద దినోత్సవం-2026 సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని సావిత్రిబాయి పూలే ఆడిటోరియంలో సెంటర్ ఫర్ ఫోక్ కల్చర్ స్టడీస్, హైదరాబాద్ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం, జీమా సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ జానపద కళారంగానికి విశేష సేవలందిస్తున్న కళాకారులను సత్కరించారు.తరతరాలుగా వస్తున్న ఒగ్గు కథ సంప్రదాయాన్ని కాపాడుతూ, ప్రజల్లోకి తీసుకెళ్తున్న రాష్ట్రవ్యాప్తంగా 25 మంది ఒగ్గు కళాకారులను ఎంపిక చేయగా, గోవిందుపల్లి గ్రామానికి చెందిన కాల్వ పెద్దరాజయ్య యాదవ్‌కు ఈ గౌరవం దక్కింది. సెలక్షన్ కమిటీ ముఖ్యులు సింగారపు రాజకుమార్ చేతుల మీదుగా పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు.పెద్దరాజయ్య యాదవ్ గత కొన్నేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా ఒగ్గు కథ ప్రదర్శనలు నిర్వహిస్తూ, ఈ జానపద కళకు విశేష ప్రచారం కల్పిస్తున్నారు. ఆయనకు పురస్కారం లభించడంతో గోవిందుపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది.

రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

ధర్మపురి.ప్రభాతవార్త. తెలంగాణ రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం నాగారం గ్రామంలో ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధులకు సంబంధించి రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మహిళ సంఘ భవన నిర్మాణ పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంఘ భవనం నిర్మాణం పూర్తయ్యాక మహిళా సంఘాల కార్యకలాపాలకు ఎంతోగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని అన్నారు. మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించడానికి ఫ్రీ బస్సు సౌకర్యాన్ని కల్పించిందని అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం మండలంలోని కమలాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్ , ఏఎంసీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, తహసీల్దార్ శ్రీనివాస్, నాగారం కమలాపూర్ గ్రామాల సర్పంచులు చిలుముల లక్ష్మణ్, కుమ్మరి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

తహసీల్దార్ మహమ్మద్ మజీద్



గొల్లపల్లి, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలైన సామాజిక సమానత్వం, కులరహిత సమాజ నిర్మాణం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యతతో కృషి చేయాలని గొల్లపల్లి తహసీల్దార్ మహమ్మద్ మజీద్ పిలుపునిచ్చారు.గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ.. విద్య ద్వారానే సమాజంలో వెనుకబడిన వర్గాలు అభివృద్ధి చెందగలవని అంబేద్కర్ విశ్వసించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించి, అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అంబేద్కర్ అందించిన రాజ్యాంగబద్ధమైన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ దేశ పురోగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.కార్యక్రమ నిర్వాహకులు గంగాధర మధుసూదన్, సాతల్ల లక్ష్మణ్, సిరికొండ తిరుపతి, వేల్పుల రాజేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపల్లి హనుమండ్లు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెవులమద్ది రమేష్, సామాజిక సేవకులు చౌటపెల్లి తిరుపతి, వార్డు సభ్యుడు సంగేమ్ కళ్యాణ్, బీసీ సెల్ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పల మహిపాల్, బోనగిరి రవి, బోనగిరి రాజు, మద్దూరి నవీన్, సిరికొండ ఎల్లయ్య, తుడుం దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

ఒగ్గు కథ కళాకారుడు ఓదయ్యకు రాష్ట్రస్థాయి పురస్కారం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నందగిరి గ్రామానికి చెందిన ప్రముఖ ఒగ్గు కథ కళాకారుడు ఓదయ్యకు హైదరాబాద్‌లోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి పురస్కారంతోపాటు, ఘనంగా సన్మానించారు. ఒగ్గు కథ యూనివర్స్ 2025 ఆనర్స్ రాష్ట్రస్థాయి పురస్కారాల ప్రదానోత్సవంలో భాగంగా ఓదయ్యకు ఆయన అందిస్తున్న కళా సేవలకు గుర్తింపుగా సన్మానించి ప్రశంసాపత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. తెలంగాణ జానపద కళారూపమైన ఒగ్గు కథను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, సంప్రదాయ కళను పరిరక్షిస్తూ అందిస్తున్న సేవలను గుర్తించి ఈ గౌరవం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన పలువురు ఒగ్గు కథ కళాకారులను సన్మానించగా, నందగిరి గ్రామానికి చెందిన ఓదయ్యకు కూడా ఈ గౌరవం దక్కడం పట్ల గ్రామస్థులు, కళాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

పెగడపల్లి, ప్రభాతవార్త:



జాతీయ క్రిమి కారక వ్యాధుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అధికారి అర్చన మండలంలోని ఎల్లాపూర్, రాజారాంపల్లి గ్రామాల్లో సోమవారం పర్యటించారు. ఎల్లాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పరిసరాల , వ్యక్తిగత , చేతుల పరిశుభ్రత, దోమలు, ఈగల నివారణ పైఅవగాహన కల్పించారు. గ్రామ ప్రజలతో కలిసి దోమల నివారణ చర్యలు, డ్రై డే ఫ్రైడే కార్యక్రమం ప్రాముఖ్యతపై చర్చించారు.అనంతరం రాజారాంపల్లి గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహణను పరిశీలించారు. దోమలు, ఈగల నివారణతోపాటు అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఏఎన్ఎంలు బాబమ్మ, వెంకటలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ రాకేశ్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు గొల్లపల్లిలో మంత్రి అడ్లూరి పర్యటన

గొల్లపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త: కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆగస్టు 15న సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించగా గొల్లపల్లి మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు.మంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని రేషన్ కార్డు లబ్ధిదారులు కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

ఆత్యాచార కేసులో నిందుతుడికి శిక్ష

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్లో నమోదైన ఆత్యాచారం కేసులో నిందుతుడికి 10 సంవత్సరాలు జైలుశిక్ష, 1,000 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల 1వ అదననపు జిల్లా కోర్టు న్యాయమూర్తి పుస్పలత సోమవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన జంగపల్లి శ్రీహరి అనే వ్యక్తి ఓ యువతిపై ఆత్యాచారానికి పాల్పడగా,అ యువతి ఫిర్యాదు మెరకు అప్పటి సిరిసిల్ల రూరల్ సీఐ సర్వర్ కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కి తరలించడం జరిగింది. అప్పటి సి.ఐ ఉపేందర్ దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా కోర్టు విచారణలో భాగంగా కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ లు రవీందర్ నాయుడు, శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ రాజేందర్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్, వెన్నెల కోర్టులో 9 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.జాన్సీ వాదించగా,శాస్త్రీయ ఆధారాలు,సాక్షులను పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన జంగపల్లి శ్రీహరి కి 10 సంవత్సరాలు జైలు శిక్ష, 1000 జరిమాన విధించారు. ఈ కేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి సిరిసిల్ల సి.ఐ లు సర్వర్ ,ఉపేందర్ ,ప్రస్తుత సి.ఐ నాగేశ్వరరావు,తంగళ్ల పల్లి ఎస్.ఐ అశోక్,పీపీ జాన్సీ,కోర్టు మానిటర్నిగ్ ఎస్.ఐలు రవీందర్ నాయుడు,శ్రవణ్ యాదవ్ ,కోర్టు కానిస్టేబుల్ రాజేందర్,కానిస్టేబుల్ నవీన్, వెన్నెల ను జిల్లా ఎస్పీ అభినందించారు. పోక్సో కేసుల్లో జిల్లా పోలీసులు సమర్థవంతమైన దర్యాప్తు చేపట్టి, ప్రాసిక్యూషన్ సమన్వయం తో వేగవంతమైన విచారణ జరిపిస్తూ నిందితులకు వరుసగా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారు.నేరం చేసిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని,కఠిన శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

వేములవాడలో రూ.7.55కోట్ల సిఎంఆర్ ధాన్యం పక్కదారి: ఇద్దరి అరెస్ట్

- పౌర సరఫరాల శాఖ డిఎం ఫిర్యాదుతో కేసు నమోదు.
- పరారీలో మరో ముగ్గురు
- వివరాలను వెల్లడించిన వేములవాడ ఎస్‌డిపిఓ ఎ.శ్రీనివాసులు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ మండల పరిధిలోని కొనాయిపల్లి గ్రామంలో గల ఆంజనేయ ట్రేడర్స్ కన్యకా పరమేశ్వరీ రైస్ మిల్ నిర్వహకులు పౌర సరఫరా శాఖకు చెందిన రూ.7,55,71,688 విలువైన సిఎంఆర్ ధాన్యాన్ని పక్కదారి పట్టించి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించారిన వేములవాడ ఎస్‌డిపిఓ ఎ.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఈకేసుకు సంబంధించిన అరెస్ట్ వివరాలను వెల్లడించారు. తెలంగాణ స్టేట్ సివిల్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా ఖరీఫ్ 2021-22 నుంచి 2024-25 సీజన్ల వరకు ప్రభుత్వం సేకరించి 8,447.138 మెట్రిక్ టన్నుల వడ్లను కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం ప్రకారం సదరు రైస్ మిల్లుకు అప్పగించారు. మిల్లు భాగ స్వామ్యులు, ఏజంట్లు అయిన చేపూరి అంజయ్య, ఆచం సంతోష్, దొంతుల గణేష్, చేపూరి మధూకర్, లోపెల్లి వెంకటేశ్వర్ రావు ఒప్పందం ప్రకారం 5,659.582 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎఫ్‌సిఐ, ఎస్‌డబ్ల్యూసి, సిడబ్ల్యూసికి అందించాల్సి ఉంది. కానీ వారు కేవలం 3,167.605 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే ఇచ్చి 2,491.977 మెట్రిక్ టన్నులు డిఫాల్ట్ అయ్యారు. 25శాతం పెనాల్టీతో కలిపి మొత్తం 3,114.972 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాలి ఉండగా, అనంతరం 879.131 టన్నులు మాత్రమే డెలివరీ చేశారు. పెనాల్టీతో సహా ఇంకా 2,235.841 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అప్పగించాల్సి ఉండగా, నిందితులు ఆ ధాన్యాన్ని పక్కదారి పట్టించి ప్రభుత్వాన్ని మోసగించారు. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జి.గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగ, ఎస్‌డిపిఓ ఎ.శ్రీనివాసులు దర్యాప్తు చేపట్టారు. నేరం రుజువు కావడంతో కేసులో నిందితులైన చేపూరి అంజయ్య, లోపెల్లి వెంకటేశ్వర్ రావులను అరెస్ట్ చేసి సోమవారం కోర్టులో రిమాండ్ నిమత్తం హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ కేసులోని మిగిలిన ముగ్గురు నిందితులు ఆచం సంతోష్, దొంతుల గణేష్, చేపూరి మధూకర్ పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని వివరించారు.

శ్రీ కనక సోమేశ్వరుడి ఏకశిలా పర్వతంపై భక్తజన సందడి

- శ్రావణ మాసం రెండో సోమవారం ఘనంగా ప్రత్యేక పూజలు
- తండోపతండాలుగా తరలివచ్చిన భక్తులు



మల్లాపూర్ ప్రభాతవార్త:మల్లాపూర్ మండల కేంద్రంలో పురాతన చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యాన్ని సంతరించుకున్న ఏకశిలా పర్వతంపై కొలువుదీరిన శ్రీ కనక సోమేశ్వర స్వామివారి ఆలయం శ్రావణ మాసం రెండో సోమవారం సందర్భంగా భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది. మండలంలోని పలు గ్రామాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.శ్రావణ మాసం శివారాధనకు అత్యంత పవిత్రమైన మాసంగా భావించే నేపథ్యంలో సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తుల రాక ప్రారంభమైంది. భక్తులు ఏకశిలా పర్వతంపై ఉన్న ఆలయానికి బారులుదీరి చేరుకుని స్వామివారి దర్శనం కోసం వేచిచూశారు.కొండపై సహజసిద్ధంగా వెలసిన పవిత్ర కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ కనక సోమేశ్వర స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వరదపాయసం తమ మొక్కులను చెల్లించుకుని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.భక్తులకు మహా అన్నదానం.స్వామివారి దర్శనం అనంతరం కొండ దిగువన శివ,శ్రీనివాస్ మల్లీశ్వరి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులకు ఆహారం అందించడంతో పాటు సేవాభావంతో నిర్వహించిన ఈఅన్నదాన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించింది. భక్తుల సౌకర్యాలకు ప్రత్యేక ఏర్పాట్లు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ కమిటీ చైర్మన్ క్యాతం సురేష్ రెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తుల అవసరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు, మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూతిపెల్లి రాజం,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ముద్దం శరత్ కుమార్,మాజీ దేవాదాయకమిటీ చైర్మన్ సంఘ రాజన్న దేవాదాయ కమిటీ సభ్యులు, వివిధ కుల సంఘాల పెద్దలు,సభ్యులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయానికి వెళ్లే మార్గంలో భక్తుల రద్దీకి అనుగుణంగా వాహనాల రాకపోకలను నియంత్రిస్తూ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకటరెడ్డి సేవలందించారు.వాహనాలరద్దీ వల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సహకరించారు.ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా శ్రావణ సోమవారం.ఏకశిలా పర్వతంపై వెలసిన శ్రీ కనక స్వామీశ్వర స్వామివారి ఆలయం మల్లాపూర్ ప్రాంత ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. ప్రకృతి ఒడిలో, ఏకశిలా పర్వతంపై వెలసిన ఈ పవిత్ర క్షేత్రంలో శ్రావణ మాసంలో భక్తుల సందడి ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతోంది. శివనామస్మరణలు, భక్తులపూజలు, అన్నదాన కార్యక్రమాల తో ఆలయ పరిసరాలు భక్తిభావంతో మార్మోగాయి.శ్రావణ మాసం రెండో సోమవారం సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చిన ప్రతి భక్తుడూ ఆధ్యాత్మిక అనుభూతిని పొందేలా కార్యక్రమాలు సాగడం విశేషం. భక్తి, సేవ, సామాజిక ఐక్యత కలగలిసిన ఈ వేడుక మల్లాపూర్ ప్రాంతంలో ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పింది.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- మృతులకు నివాళి అర్పించిన ప్రభుత్వ విప్, ఎస్పీ

వేములవాడ, ప్రభాతవార్త:



చందుర్తి మండలం లింగంపేట గ్రామ పరిధిలో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన షాదుల్లా కుటుంబం వివాహ వేడుకకు హాజరయ్యేందుకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన రక్తసంబంధీకులు నలుగురు మృతి చెందారు. ప్రమాదంలో షాదుల్లాతోపాటు ఆయన భార్య హసీనా, మరో హసీనా, పదో తరగతి చదువుతున్న చిన్నారి మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో ఒక్కొక్కరుగా మృతి చెందారని తెలిపారు. వేములవాడలోని ఏరియా ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బిగితే పరామర్శించి, ఓదార్చారు. మృతదేహాలకు నివాళి అర్పించి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం తరుపున అవసరమైన సహాయం అందజేస్తా మన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణిచంఏ వారు ముందు, వెనుక సీట్లలో ఉన్నప్పటికీ సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఒకే ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు రక్త సంబంధీకులు మృతి చెందడం అత్యంత బాధాకరమైందన్నారు.వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

లింగంపేట రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

ప్రమాదానికి గల కారణాలపై ఆరా

చందుర్తి ,ప్రభాతవార్త ;



చందుర్తి మండలం లింగంపేట గ్రామ పరిధిలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీమహేష్ బి. గితే సోమవారం క్షేతస్థాయిలో పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ



సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రమాదం ఎలా జరిగింది, రహదారి పరిస్థితులు, ఇతర సాంకేతిక అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు , ప్రమాదంపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను అన్ని కోణాల్లో విచారించి, సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.వాహనదారులు అధిక వేగంతో వాహనాలను నడపడం. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ రవీందర్, ఎస్ఐ రమేష్ అన్నారు.

బోసిపోయిన ప్రజావాణి ..!!
ప్రజావాణికి కరువైన స్పందన



జూలపల్లి,ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నామని పాలకులు వేదికలెక్కి ఊదరగొడుతున్న మాటలకు,క్షేత్రస్థాయి వాస్తవాలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా కనిపిస్తోంది.జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు కుర్చీల్లో కూర్చుని ఎదురుచూడటమే తప్ప,తమ గోడు చెప్పుకోవడానికి ఒక్కరంటే ఒక్క బాధితుడు కూడా రాని దుస్థితి నెలకొంది. గంటల కొద్దీ నిరీక్షణ.. ఒక్కటంటే ఒక్కటే అర్జీ! కార్యక్రమం ప్రారంభమైన రెండో సోమవారమే ప్రజావాణి వెలవెలబోయింది.ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 వరకు దాదాపు మూడు గంటల పాటు ఎంపీడీవో, డిప్యూటీ తాసిల్దార్ సహా మండల స్థాయి అధికారులు దరఖాస్తుదారుల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూశారు.తీరా చూస్తే మండల వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తుల సంఖ్య అక్షరాలా ఒక్కటి. అవగాహన లోపమా? వ్యవస్థపై విరక్తా? ఈ దయనీయ పరిస్థితికి అసలు కారణమేంటన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.పరిష్కారంపై అపనమ్మకం గతంలో ఇచ్చిన అర్జీలు ఏళ్ల తరబడి బుట్టదాఖలవుతుండటంతో వెళ్లినా ప్రయోజనం శూన్యం అనే నిరాశ ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. ప్రచార లేమి ప్రజావాణి ఎక్కడ,ఎప్పుడు జరుగుతుందో పల్లె ప్రజలకు తెలిపే కనీస సమాచార వ్యవస్థ క్షేత్రస్థాయిలో లోపించింది.కాలయాపన తంతు ప్రజావాణి కేవలం కాగితాల సేకరణకు,ఫొటో దిగి లెక్కలు పంపే రొటీన్ ప్రక్రియగా మారడం బాధితుల్లో విముఖతను పెంచింది.సెంటిమెంట్ పక్కనపెట్టి... నమ్మకం పెంచే బాధ్యత ఎవరిది? నడవలేని వృద్ధులు, పెన్షన్ రాని వితంతువులు,భూ సమస్యలతో అల్లాడే రైతులు మండలంలో వందల సంఖ్యలో ఉన్నారు.కానీ, నాలుగు గంటల నిరీక్షణకు ఒక్క అర్జీ మాత్రమే వచ్చిందంటే అది సమస్యలు లేకపోవడం కాదు... వ్యవస్థపై నమ్మకం కోల్పోవడమే. ఏసీ గదుల్లో కూర్చొని సమీక్షలు జరిపితే సరిపోదు,తాము ఇచ్చే అర్జీకి పరిష్కారం లభిస్తుందన్న భరోసాను సామాన్యుడి గుండెల్లో నింపినప్పుడే ప్రజావాణికి అసలైన సార్థకత చేకూరుతుంది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ,డిప్యూటీ తాహసిల్దార్ అనిల్ కుమార్,ఎంపీఓ శేషయ్య సూరి,మండల వ్యవసాయ అధికారిణి టి. ప్రత్యూష,మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి,ఏఈ అమరజీవి,విద్యుత్ శాఖ ఏఈ హరీష్,ఎంఈఓ ఎస్. లక్ష్మణ్,ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట లక్ష్మి, ఏపీవో సదానందం తదితరులు పాల్గొన్నారు.

దుఃఖంలోనైనా నేత్రదానం

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో అల్లం దిలీప్ కుమార్ ఆత్మహత్యతో మరణించగా, బంధువు అల్లం సతీష్ నేత్రదానం పై అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో ఎల్విపి ఐ బ్యాంకు టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది. దుఃఖంలో నైనా ఇద్దరు అందులకు చూపును ప్రసాదించిన తల్లి తండ్రులు అల్లం సత్యం, రజిత తమ్ముళ్లు సందీప్ , చందుకు అవగాహన కల్పించిన అల్లం సతీష్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కార్యదర్శి డాక్టర్ భీష్మావారి గౌరవాధ్యక్షులు రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు రమేష్, డాక్టర్ వేణు,మేరుగు సారంగం, క్యాతం మల్లేశం, డాక్టర్ వెంకటేశ్వర్లు, సంతోష్ క్యాతం.వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు

వికలాంగురాలికి వీల్ చైర్ అందజే త

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన చెమన్ సింగ్ బాల్య మిత్రుడు కొత్తకొండ లచ్చయ్య సతీమణి వికలాంగురాలైన కొత్తకొండ దేవమ్మ కి (16500/) రూపాయల విలువ గల వీల్ చైర్ ను తన తల్లి ఠాకూర్ రాధాబాయ్ చేతుల మీదుగా వారికి అందించారు. ఈ కార్యక్రమంలో ఠాకూర్ నర్సింగం,ఓరుగంటి రవీందర్ రావు,నల్లతీగల సతీష్,సాయిని శేఖర్ రావు,తమ్మడవేణి సంపత్, కుంట రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

మండల ప్రజావాణికి 8 దరఖాస్తులు



ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 8 దరఖాస్తులు అందాయి. ఇందులో గృహ నిర్మాణానికి సంబంధించి 3, విద్యుత్ శాఖకు 2, అటవీ శాఖకు 1, ఎంపీడీవో కార్యాలయానికి సంబంధించిన 2 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన కొన్ని సమస్యలను అధికారులు అక్కడికక్కడే పరిష్కరించగా, మిగిలిన అర్జీలను ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. దరఖాస్తులపై సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్‌రెడ్డి, తహసీల్దార్ వనజానాయక్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉచిత చెస్ట్ ఎక్స్‌రే వైద్య శిబిరం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను నేరుగా వారి దరికే అందించాలనే లక్ష్యంతో పెద్దపల్లి జిల్లా మారేడుగొండ గ్రామంలో ఉచిత చెస్ట్ ఎక్స్‌రే ప్రత్యేక వైద్య శిబిరాన్ని నేడు ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ గుర్రం దేవేంద్ర నాగరాజు తెలిపారు. మారుమూల ప్రాంతాల ప్రజల్లో దీర్ఘకాలిక దగ్గు, ఆయాసం, క్షయ (టీబీ), ఇతర ఊపిరితిత్తుల సంబంధిత శ్వాసకోశ సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించడం కోసం ఈ శిబిరం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అత్యాధునిక సదుపాయాలు కలిగిన మొబైల్ ఎక్స్‌రే యంత్రాల ద్వారా నేరుగా గ్రామంలోనే పరీక్షలు నిర్వహించి వెంటనే రిపోర్టులు అందజేస్తారని వివరించారు. ఈ శిబిరంలో మారేడుగొండ గ్రామస్తులు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పేర్లు నమోదు చేసుకోవాలని, ఎక్స్‌రే పరీక్షలతో పాటు సాధారణ రక్తపోటు (బీపీ), షుగర్ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. పరీక్షలు నిర్వహించిన నిపుణులైన వైద్యులు, అవసరమైన వారికి అక్కడికక్కడే ఉచితంగా మందులను పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాజమ్మ మృతికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ.

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ తీర్థాల కుమార్ తల్లి రాజమ్మ అనారోగ్యంతో మృతి చందగా విషయం తెలుసుకున్న పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రాజమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా రాజమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, రాజమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఓదెల గ్రామ శాఖ ప్రెసిడెంట్ రమేష్, బుద్దే కుమార్, చింతం మొగిలి, చింతం వెంకటస్వామి,సూత్రాల శ్రవణ్, చెరుకు సదానందం తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలో ఆచార్య ఫౌండేషన్ అన్నదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

శ్రావణమాస ప్రత్యేకతను పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో ఆచార్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. సేవాభావంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆచార్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ జవ్వాజి రాజేష్ మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలు, ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పండుగలు, పర్వదినాలను కేవలం వ్యక్తిగతంగా కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ద్వారా మానవతా విలువలను చాటవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి కొమరిశెట్టి రమేష్, ప్రతినిధులు అలీముద్దీన్, బజ్జూరి సురేష్, కుమారస్వామి, నర్సింగ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ కార్డులతో సంక్షేమానికి మరింత భరోసా

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో స్మార్ట్ కార్డుల (రేషన్ కార్డుల) పంపిణీ కార్యక్రమానికి సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ల గ్రామంలో శ్రీకారం చుట్టారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కాంపెల్లి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. జిల్లాలో తొలిసారిగా నీరుకుళ్ల గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా సర్పంచ్ కాంపెల్లి సతీష్‌కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ కార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. రేషన్ సరుకులు పొందడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు కార్డులు దోహదపడతాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రారంభం కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలను మరింత సులభంగా పొందేందుకు ఈ కార్డులు ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి పి ఓ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సునీత సాగర్, వి వో ఏ దీపిక, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు యూనిఫామ్‌లు అందజేత



సుల్తానాబాద్, ప్రభాతవార్త :

విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ఇండియన్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పాఠశాలలో పనిచేస్తున్న డ్రైవర్లకు యూనిఫామ్‌లను అందజేయడంతో పాటు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ కార్యక్రమంలో పాల్గొని డ్రైవర్లకు యూనిఫామ్‌లు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ.. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అన్నారు. పాఠశాల బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరేలా డ్రైవర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో రహదారి పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తగా వాహనాలను నడపాలని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా పాఠశాల వాహనాలను నడిపే డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిర్ణీత వేగ పరిమితిని మించకుండా వాహనాలను నడపాలని, విద్యార్థులు ఎక్కే సమయంలో, దిగే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.వాహనాల్లో విద్యార్థుల భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని, వాహనాల పరిస్థితిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని తెలిపారు. రహదారిపై ఇతర వాహనదారులు, పాదచారులు, విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించేలా డ్రైవర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాల విద్యార్థుల విద్యతో పాటు వారి భద్రతకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పాఠశాల బస్సుల్లో విద్యార్థుల ప్రయాణం సురక్షితంగా ఉండేలా డ్రైవర్లకు ఎప్పటికప్పుడు సూచనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్లు యూనిఫామ్ ధరించడం వల్ల పాఠశాల వాహన సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన సేవా భావం పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో మర్యాదగా వ్యవహరిస్తూ పాఠశాల ప్రతిష్ఠకు అనుగుణంగా విధులు నిర్వహించాలని సూచించారు.అలాగే వర్షాలు, రద్దీ ప్రాంతాలు, పాఠశాల సమయాల్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వాహనాలను మరింత జాగ్రత్తగా నడపాలని సూచించారు. విద్యార్థుల సురక్షిత ప్రయాణం కోసం పాఠశాల యాజమాన్యం, డ్రైవర్లు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చైర్మన్, ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత మేనేజర్ శివ,పాఠశాల సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

అక్టోబర్ నెలాఖరులోగా 70 గ్రామాల్లో భూముల రీసర్వే పూర్తి చేయాలి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆదేశాల మేరకు మొదటి దశలో ఎంపిక చేసిన 70 రెవెన్యూ గ్రామాల్లో భూముల రీసర్వే ప్రక్రియను అక్టోబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి రెవెన్యూ, సర్వే శాఖల అధికారులతో భూముల రీసర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రీసర్వే పనుల్లో లైసెన్స్‌డ్ సర్వేయర్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ప్రభుత్వం ఎకరాకు రూ.60 చొప్పున చెల్లిస్తుందని, రీసర్వే పనులు పూర్తయిన 15 రోజుల్లోగా చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విధులకు ముందుకు రాని 13 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేసినట్లు వెల్లడించారు. గురువారం నాటికి ఎంతమంది అందుబాటులో ఉన్నారో వివరాలు సేకరించి తహసీల్దార్లు ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి సర్వే బృందంలో జీపీఓ, లైసెన్స్‌డ్ సర్వేయర్, రెగ్యులర్ సర్వేయర్ ఉండేలా చూడాలని, ఒకవేళ లైసెన్స్‌డ్ సర్వేయర్లు లేకపోతే రెవెన్యూ సిబ్బంది, జీపీఓలను వినియోగించుకోవాలని సూచించారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ పూర్తయిన గ్రామాలకు రూ.5 వేల మొత్తాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.భూ వివాదాలు ఉన్నప్పటికీ రీసర్వే ప్రక్రియను నిలిపివేయకుండా 100 శాతం భూములను సర్వే చేయాలని స్పష్టం చేశారు. అయితే వివాదాస్పద భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయకూడదని సూచించారు. ప్రతి సర్వే బృందం రోజుకు కనీసం 30 ఎకరాల రీసర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో పనులను ఒకేసారి ప్రారంభించి సమాంతరంగా కొనసాగించాలని, టామ్‌టామ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ప్రతి రోజు నిర్వహించిన సర్వే డేటాను ఆన్‌లైన్‌లో సింక్రనైజ్ చేయాలని ఆదేశించారు. గ్రామం రీసర్వే పూర్తి చేయని సిబ్బందికి పదోన్నతి కల్పించరాదనే ప్రభుత్వ నిబంధనను దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ ఓదెల తహసీల్దార్ వనజ, ఇన్‌చార్జి డిపిఓ శ్రీమాల, రెవెన్యూ డివిజనల్ అధికారులు బి. గంగయ్య,

ప్రజల సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే:



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజల సమస్యలను త్వరితగతిన, పారదర్శకంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో సీపీ స్వయంగా పాల్గొని ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలను ఆదేశించారు. నిష్పక్షపాతంగా విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని, ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం, భరోసా కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్జీల పరిష్కారంలో అధికారులు ఎలాంటి అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకె ప్రజావాణి



రామగిరి ప్రభాతవార్త

గ్రామాలలో పేరుకుపోయిన ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందని జిల్లా డిప్యూటీ సీఈవో ఆకుల సంజీవరావు అన్నారు. సోమవారం రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని వచ్చి ఫిర్యాదు చేసుకొని సమస్యలను పరిష్కరించు కోవాలని సూచించారు. మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్విని చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ ప్రజావాణిలో ప్రజల నుండి రెండు ఫిర్యాదులు రాగా సంబంధిత అధికారులు వాటిని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పర్నాంది సుమన్, ఎంపీడీవో బద్రి శైలజ రాణి, ట్రాన్స్ కో ఏఈ, మహేందర్ రెడ్డి, ఏవో ,చిందం. శ్రీకాంత్, ఎంపిఓ సమ్మిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్య వైద్యం కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వమే నిర్వహించాలి

ఉచిత పథకాలకు తాము వ్యతిరేకం

స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో పార్టీ ఏర్పాటు

మోటివేట్ స్పీకర్ షఫీ ఉల్లా

తల్లాడ ఆగస్టు 24 ప్రభాతవార్త

స్వాతంత్ర పోరాటంలో స్వరాజ్యంగా మార్చి ఏ విధంగా పోరాటం నిర్వహించారో అదే స్ఫూర్తితో ఎన్నికల్లో సత్తా చాటడం కోసం ముందుకు వస్తున్నట్లు మోటివేట్ స్పీకర్ షేక్ షఫీ ఉల్లా వెల్లడించారు. 2028 లో జరిగే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుల్లో మార్పు తీసుకురావడం కోసం ఇప్పటి వరకు మోటివేటర్ స్పీకర్‌గా ఉన్న తాను ఏకం భారత్ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు షఫీ ఉల్లా వెల్లడించారు, త్వరలో ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ఇప్పటినుండి ప్రజల్ని చైతన్యవంతులు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నానని తెలిపారు ప్రజాస్వామ్య దేశంలో విద్య వైద్యం సాధారణ ప్రజలతో పాటు ధనికులకు ఒకే విధంగా ఉండాలని, కార్పొరేట్ వ్యవస్థకు తాము వ్యతిరేకమని ఓట్ల కోసం తాము ఉచిత పథకాలకు వ్యతిరేకమన్నారు ప్రజాస్వామ్య దేశంలో కార్పొరేట్ వ్యవస్థ ఉండకూడదన్నదే తమ ఏకైక లక్ష్యం అన్నారు ,

అన్నదాతను సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు

రామగిరి ప్రభాతవార్త



కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మాదాసు రవీందర్ సుజాతలను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం ఘనంగా సన్మానించారు. శ్రీ ఆదివారఃు స్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి వద్ద 4 రోజులపాటు రవీందర్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు రవీందర్ దంపతులను శాలువాతో సత్కరించి అభినందించా రు. పుణ్యక్షేత్రాల్లో అన్నదానం చేయడం మహా పుణ్యమని అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందించా ల్సిన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కాంత రెడ్డి, ఇనగంటి చిన్నారావు, పిల్లి శేఖర్, రెబల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం మన అందరి విధి



రామగిరి ప్రభాతవార్త

మొక్కలు నాటడం మన అందరి విధి అని పెద్ద పల్లి జిల్లా పోలీస్ కమిషనర్ బి. రామ్ రెడ్డి అన్నారు. సోమవారం అటవీశాఖ వారి ఆధ్వర్యంలో శ్రీ ఆదివారహ స్వామి ఆలయ ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డిసిపి రామ్ రెడ్డి మాట్లాడుతూ కాలుష్య నివారణకు ప్రతి ఒకరు మొక్కలు నాటాలని పేర్కొన్నారు. అలాగే శ్రీ ఆదివారా స్వామి ప్రాంగణంలో మొక్క నాటడం నా అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. కాలుష్య నివారణకు మొక్కలు నాటి చెట్లను పెంపకం చేస్తే మనకు కాలుష్యం తొలగిపోయి వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ దేవదాసు, ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ ఈవో కాంత రెడ్డి , గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ , పిన్ రెడ్డి కిషన్ రెడ్డి,రేంజ్ ఆఫీసర్ వినయ్ నాయక్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రహమతుల్లా ఖాన్, తోపాటు పలువురు పాల్గొన్నారు.

మీలాద్-ఉన్-నబీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

మీలాద్-ఉన్-నబీ (ఈద్-ఎ-మిలాద్) పండుగను ప్రశాంత వాతావరణంలో, సోదరభావంతో జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. పండుగను పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశాన్ని సీపీ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. జూలూసులు, ర్యాలీలకు ముందస్తు అనుమతులు తీసుకుని నిర్ణయించిన మార్గాల్లోనే నిర్వహించాలని, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా స్వచ్ఛంద సేవకులను నియమించుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దం కలిగించే డీజేలు, సౌండ్ సిస్టమ్‌లు వాడకూడదని, రోగులు, వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బందులు కలిగించరాదన్నారు. మతపరమైన మనోభావాలను దెబ్బతీసే ప్రసంగాలు, నినాదాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అత్యవసర సమయాల్లో డయల్ 112 లేదా కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656597ను సంప్రదించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం సీఐ కృష్ణ కుమార్, బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ భీమేష్, ఆర్ఐ రమేష్, పెద్దపల్లి ఎస్ఐ నరేష్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ చంద్రశేఖర్, చెన్నూర్ టౌన్ ఎస్ఐ శ్యామ్ పటేల్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల తిప్పలు

బుకింగ్ కావడం లేదని ఆందోళన

రుద్రంగి,ప్రభాతవార్త:



సాగు చేసిన పంటలకు యూరియా అందక రుద్రంగి మండలం ఉమ్మడి మానాల గ్రామాల రైతులు ఆవేదన చెందుతున్నారు. గత పది రోజులుగా యూరియా బుకింగ్ కోసం రైతు వేదికకు తిరుగుతున్నా ఆన్‌లైన్‌లో బుకింగ్ కావడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొడు భూములకు సంబంధించిన రైతులకు యూరియా అందించకపోవడంపై వారు నిరసనకు దిగారు. గత ప్రభుత్వం జారీ చేసిన పొడు భూముల ప్రొసిడింగ్ కాపీలను రైతులు చూపిస్తూ, పట్టా భూముల రైతులకు యూరియా అందిస్తున్నప్పుడు పొడు భూముల్లో సాగు చేస్తున్న తమకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.ప్రభుత్వం సాగుకు అనుమతులు ఇచ్చి, ప్రొసిడింగ్‌లు అందజేసినప్పటికీ ఇప్పుడు ఎరువుల విషయంలో తమను పక్కన పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు.వానాకాలం సాగు సమయంలో పంటలకు అత్యవసరంగా యూరియా అవసరమని, పది రోజులుగా బుకింగ్ కోసం ప్రయత్నించినా ఆన్‌లైన్‌లో నమోదు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తెలిపారు.యూరియా లేకపోతే పంటలను ఎలా కాపాడుకోవాలి.పంటలు ఎలా పండించుకోవాలి. అంటూ అధికారులను ప్రశ్నించారు.పొడుభూముల ప్రొసీడింగ్‌లను ఆధారంగా తీసుకొని వెంటనే యూరియా బుకింగ్‌కు అవకాశం కల్పించి,అర్హులైన రైతులకు ఎరువులు పంపిణీచేయాలని ఉమ్మడి మానాల రైతులు డిమాండ్ చేశారు.

జాతీయ రైతు పరిరక్షణ సమితి రాజన్న సిరిసిల్ల

జిల్లా అధ్యక్షుడిగా నిమ్మ వినోద్ రెడ్డి నియామకం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

జాతీయ రైతు పరిరక్షణ సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా బోయినపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన నిమ్మ వినోద్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు మండదాపు శ్రీనివాస్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నిమ్మ వినోద్ రెడ్డి మాట్లాడుతూ, తనను జిల్లా అధ్యక్షుడిగా నియమించిన జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 13 మండలాల్లో పర్యటించి రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రైతులను ఆధునిక వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తానని, ఉద్యాన పంటలు మరియు ఫార్మ్ ఆయిల్ (పామాయిల్) సాగుపై అవగాహన కల్పిస్తానని, యువ రైతులకు పాడి పరిశ్రమపై చైతన్యం తీసుకువస్తానని పేర్కొన్నారు.త్వరలోనే రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీని మరియు జిల్లాలోని 13 మండలాలకు అధ్యక్షులను నియమిస్తానని తెలియజేశారు.

జోగిని పల్లి శ్రీనివాస్ రావు కు నివాళులర్పించిన

బోయిన్ పల్లి బి. ఆర్. ఎస్ నేతలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



జోగిని పల్లి శ్రీనివాస్ రావు దినకర్మ కార్యక్రమం హైదరాబాద్ నగరంలోని ఓ కన్వెన్షన్ లో జరగగా ఈ కార్యక్రమానికి బోయిన్ పల్లి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు హాజరై నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , మాజీ మంత్రులు హరీష్ రావు కేటీఆర్, రాజ్యసభ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ లను కలిశారు.



చినుకు పడితే చిత్తడే.. కాలనీవాసులకు కష్టమే!

ప్రభాతవార్త ,కోనరావుపేట:



చినుకు పడితే చాలు ఈ కాలనీ బురదమయంగా మారుతోంది. మండల కేంద్రమైన కోనరావుపేటలోని 10వ వార్డు లో వర్షం పడితే రోడ్లన్నీ బురదమయంగా మారి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వార్డులో రోడ్డు సరిగా లేకపోవడంతో చిన్నపాటి వర్షానికే నడవడానికి కూడా వీలులేకుండా బురదగా మారుతోందని, ద్విచక్ర వాహనాలు జారి పడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పాలకవర్గం, వార్డు సభ్యులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి 10వవార్డులో నూతనరోడ్డు నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

కోనరావుపేటలో నామమాత్రంగా ప్రజావాణి

పూర్తిస్థాయిలో అధికారుల గైర్హాజరుపై ప్రజల ఆగ్రహం

ప్రభాత వార్త కోనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం నామమాత్రంగా ముగిసింది.ప్రజాసమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ వేదికపై అధికారుల నిరక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ప్రజావాణికి మండల ప్రజల నుండి కేవలం 2 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఇందులో హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి 1, డీఆర్డీఏ శాఖకు సంబంధించి 1 అర్జీ అందాయి. అయితే, ప్రజావాణి నిర్వహిస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో అన్ని శాఖల అధికారులు హాజరుకావడం లేదని వచ్చిన కొందరు అధికారులు సంతకాలు చేసి వెళ్తున్నారని స్థానిక ప్రజలు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు.తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్దామని వస్తే,బాధ్యులైన ముఖ్య అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లాఅధికారులు స్పందించి,ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు విధిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ధర్మ టీచర్ కరపత్రం ఆవిష్కరణ

చందుర్తి, ఆగస్టు 24, ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలోని ధర్మ టీచర్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 26 హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర విద్యా సదస్సు కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మ టీచర్స్ యూనిటీ జిల్లా కన్వీనర్,కోకన్వీనర్ సంపతి రమేష్, మల్యాల రామస్వామి మాట్లాడుతూ.రాష్ట్ర విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, ఉపాధ్యాయుల సమస్యలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర విద్యా సదస్సులో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యను కాపాడుకోవడం ప్రతి ఉపాధ్యాయుడి సామాజిక బాధ్యత అని,విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులు ఐక్యంగా చర్చించి కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు, విద్యావేత్తలు,విద్యా ఉద్యమకారులు సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెయింటర్ కు విద్యుత్ ప్రమాద

కారకుడైన వ్యక్తి అరెస్ట్

వీణవంక , ప్రభాత వార్త:

వీణవంక మండలము ఘనముక్కుల గ్రామానికి చెందిన మర్రి సంతోష్ తన ఇంటికి ఐదవ నెలలో కలర్ లు వేయడానికి మామిడాలపల్లి గ్రామానికి చెందిన కల్వల రాజకుమార్ వెళ్లగా ,ఇంటి పైన కరెంట్ తీగలున్నాయని చెప్పినప్పటికీ,ఎల్ సి తీసుకున్నా నీ,చెప్పి మోసం చేయడం తో రాజకుమార్ విద్యుత్ ప్రమాదము సంభవించి,ఆ చేతనానికి గురైనందున,బాధితుడు రాజకుమార్ ఫిర్యాదు మేరకు అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరచగా,14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై ఆవుల తిరుపతి సోమవారం తెలిపారు.

నీలోజీ పల్లి సర్పంచ్ కు షోకాజ్ నోటీసు

బోయిన్ పల్లి, ప్రభాతవార్త



బోయిన్‌పల్లి మండలం లోని నిలోజీ పల్లి గ్రామంలో పునరావాస స్థలం లో మొక్కలు నాటిన ఘటన పై సర్పంచ్ అనుముల భాస్కర్, పంచాయతీ కార్యదర్శి కి జిల్లా పంచాయతీ అధికారి షోకాజ్ నోటీసు జారీ చేశారు. వివరాల ప్రకారం నీలోజీ పల్లి లో నిర్వాసితులకు పట్టాలు పంపిణీ చేయగా దాదాపు 30 ఎకరాలు మిగిలిన భూమి ఉంది. అయితే హనుమాన్ ఆలయం వెనుక భాగం లో పిచ్చి మొక్కలు పెరిగి భక్తులకు ఇబ్బంది కారంగా మారాయి అని గ్రామస్తులు పేర్కొన్నారు. ఆ స్థలం లో పండ్ల మొక్కలు నాటాలని గ్రామ పంచాయతీ పాలక వర్గం తీర్మానం చేశారు.ఎకరం స్థలం లో మామిడి మొక్కలు నాటారు .విషయం తెలుసుకున్న డి పి ఓ అనుమతి లేకుండా మొక్కలు నాటారు అని నోటీసులు అంద జేశారు. ఈ విషమం పై సర్పంచ్ అనుముల భాస్కర్ విలేకరుల సమావేశంలో ఆవేదన చేశారు.

సౌది లో రుద్రంగి వాసి మృతి

రుద్రంగి,ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గడ్డం మోహన్ (34) అనే వ్యక్తి సౌది లో గుండే పోటుతో మరణించినట్లు మృతుని కుటుంబీకులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని సంవత్సరాల క్రితం జీవనోపాధి కోసం సౌది వెళ్ళాడని, కూలీ పని చేస్తున్న క్రమంలో మోహన్ కు బ్రేయిన్ స్ట్రోక్, అధిక రక్తపోటు కారణంగా సౌది అరేబియాలోని రియాద్ లో ఉన్న ఆసుపత్రి లో నలుపై రోజులుగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడని అతని స్నేహితుల ద్వారా తెలిసిందని వెల్లడించారు. కాగా అతని విసా గడువు ముగియడంతో జరిమానా, ప్రయాణ నిషేదం కలిగి ఉన్నాడని, ఇక్కడి నుండి డబ్బులు పంపే వరకు మృతదేహాన్ని అప్పగియ్యరని వారు తెలిపారు. దయచేసి ప్రభుత్వం చొరవ తీసుకొని మృతదేహం ఇండియా వచ్చేలా చూడాలని మృతుని బందువులు కోరుతున్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..లబ్ధిదారుల్లో హర్షం

ప్రభాతవార్త.కోనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలో సోమవారం నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలనే ఉద్దేశంతో అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు అధికారులు నూతన సాంకేతికతతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఇకపై రేషన్ సరుకుల పొందడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ఆధునిక కార్డులు ఎంతో ఉపయోగపడతాయని నాయకులు, అధికారులు తెలిపారు. కార్డులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం పట్ల తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మస్కూరి కాశీరాం, ఉపసర్పంచ్ జింక రేవతి, జీపీఓ దిలీప్, కార్యదర్శి సాయి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే

బోయిన్ పల్లి మండలం లో అధ్వానంగా తయారవుతున్న రోడ్లు

బోయిన్‌పల్లి ,ప్రభాతవార్త:

బోయిన్‌పల్లి మండలంలోని పలు ప్రాంతాలలో రోడ్లు చినుకు పడితే చిత్తడే అన్న చందంగా తయారవుతూ వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారుతున్నాయని పలువురు ఆవేదనవ్యక్తం చేశారు.మండలంలోని దేశాయిపల్లి నుండి కొదురుపాక వెళ్ళు రహదారిలో బ్రిడ్జి వద్ద గల మట్టిరోడ్డు పూర్తిస్థాయిలో అధ్వానంగా తయారై ప్రయాణికులకు నరకయాతనంగా మారింది. విలాసాగర్ నుండి నాగుల మల్యాల వెళ్ళు రహదారి కూడా పూర్తిస్థాయిలో దెబ్బతిని బురదమయంగా మారింది.అటువైపు నుండి కరీంనగర్ వెళ్లడానికి ప్రజలు జంకువుతున్నారు.మండలంలో చిన్నపాటి వర్షానికి రోడ్లు జలమయంగా మారి అధ్వానంగా మారుతున్నాయని తక్షణమే అధికారులు గుర్తించి వాటిని మరమ్మత్తులు చేయడం కాకుండా దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా రోడ్లను వేయాలని పలువురు కోరుతున్నారు.

పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలి

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

చందుర్తి: ప్రభాతవార్త



పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని.ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, పోలీస్ స్టేషన్ల పనితీరు,నేరాల నియంత్రణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. చందుర్తి పోలీస్ స్టేషన్‌ను సోమవారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు.ఎస్పీ మాట్లాడుతూ..వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులను సిబ్బంది బాధ్యతగా చట్టపరిధిలో పరిష్కరించాలని సూచించారు.సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి పోలీసు సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించాలని తెలిపారు.స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ వలన కలుగు అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని, విధులలో నిరక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎస్పి వెంట డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ రవీందర్, ఎస్.ఐ రమేష్ సిబ్బంది ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మొక్కల పంపిణీలో మున్సిపల్ చైర్మన్ లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణతో పాటు మెట్‌పల్లి పట్టణాన్ని హరితమయంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు సోమవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పట్టణంలో పచ్చదనం పెరగడం ద్వారా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే హరిత మెట్‌పల్లి సాధ్యమవుతుందని అన్నారు.ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున గౌరవ కౌన్సిలర్ల ద్వారా వార్డుల్లో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మొక్కలు కావాల్సిన వారు రేగుంట నర్సరీకి వెళ్లి



కూడా మొక్కలను ఉచితంగా పొందవచ్చని సూచించారు. నాటిన మొక్కలను కేవలం కార్యక్రమం వరకు పరిమితం చేయకుండా వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఒంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు బత్తుల నరేష్, గుడికందుల అజయ్, ఖాజా అజిముద్దీన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్ నాయక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

శివ కేశవాలయం ప్రహరి గోడకు భూమిపూజా

చొప్పదండి,ప్రభాతవార్త:

స్థానిక పురాతన దేవాలయం శివకేశవ ఆలయం నకు దేవాలయం చుట్టు ప్రహరి గోడ నిర్మాణం కొరకు సోమవారం మున్సిపల్ చైర్మేన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్మేన్ పెరుమండ్ల మానసగంగయ్య క్లబ్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశం చేతుల మీదుగా ఆలయ అర్చకులు జనగామ సత్యనారాయణ, సింహాచలం ప్రభాకార చార్యులు వేద మంత్రలతో భూమిపూజా చేశారు.ఆలయ ఆవరణలో అసాంఘిక సంఘటనలు జరుగుతుండంతో ప్రహరి నిర్మాణానికి ఆలయ అభివృద్ది కమిటి, నిర్వహణ కమిటి వివేకానందయూత్ క్లబ్ చోరువ తీసుకొని ఏర్పాటు చేశారు. అనంతరం చేర్మన్, వైస్ చేర్మేన్, కౌన్సిలర్స్ మాట్లాడుతు ఎమ్మేల్య, మంత్రి దృష్టికి తీసుకుపోయి ఇట్టి ప్రహరి నిర్మాణానికి ఆర్థిక నిధులు మంజారు కు చేయుటకు విజ్ఞప్తి చేస్తామన్నారు.ఇ కార్యక్రమంలో ఆలయ అభివృద్ది కమిటి ఇప్పనపల్లి సాంబయ్య, గుర్రం మల్లారెడ్డి, కటకం భూమయ్య, కౌన్సిలర్స్ కొట్టే అశోక్, చిల్ల శ్రవణ్, కనుమల్ల రాజశేఖర్, వడ్నూరి శ్యాం, సురేష్, కొత్త



గంగారెడ్డి, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్ రెడ్డి,పిట్టల వెంకటేష్, ముద్దం తిరుపతి వివేకానంద యూత్ సభ్యులు సిరిపురం తిరుపతి, తాటిపెల్లి అంజయ్య, తెలుకుంట సత్యానారాయణ, దూస రాము, మంచాల మోహన్, మామిడాల నిరంజన్, గొల్లపెల్లి శ్రవణ్, గోవులకోండ ప్రదీప్,వడ్నాల తిరుపతి, గోవులకొండ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

మల్యాల ప్రజావాణి లో 16 ఫిర్యాదులు

మల్యాల , ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మండల స్థాయిలో ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా, సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో పలువురు తమ సమస్యలపై అధికారులకు వినతి పత్రాలను అందజేశారు, ఈ సందర్భంగా భూ సమస్యల పై రెవెన్యూ శాఖకు సంబంధించి 12 మంది, ఇందిరమ్మ ఇళ్ల కై ఇద్దరు, పి ఆర్ పరిధిలో సమస్యల పరిష్కారానికి ఇద్దరు మొత్తం16 మంది సమస్యలపై వినతి పత్రాలు అందజేసినట్లు అధికారులు పేర్కొన్నారు, కార్యక్రమంలో ఎంపీడీవో, ప్రజావాణి నోడల్ అధికారి స్వాతి, తహసిల్దారు శ్రీనివాస్, మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు,

27 నుండి అంగన్వాడీ అభ్యర్థుల ధ్రువపత్రాలనుఅందజేయాలి

మల్యాల ,ప్రభాతవార్త:

మల్యాల అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 12 అంగన్వాడి టీచర్ పోస్టులకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సంబంధించిన విద్యార్హతలుఅవసరమైన ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు గెజిటెడ్ అధికారి సంతకం చేయబడిన పత్రాలను ఈనెల 28 నుండి సెప్టెంబర్ 5 లోగా సంబంధిత ప్రాజెక్టు కార్యాలయంలో హాజరై అందజేయాలని ఐసిడిఎస్ సిడిపిఓ వీరలక్ష్మి తెలిపారు,ప్రాజెక్టు పరిధిలో 12 పోస్టులు ఖాళీగా ఉండగా,136 మంది అభ్యర్థులు దరఖాస్తు ఆన్లైన్లో చేసుకున్నారని,వీరు తమ సర్టిఫికెట్లను సిడిపిఓ కార్యాలయం పని వేళల్లో పత్రాలను అందజేయాలని కోరారు,



మృతుడి కుటుంబన్ని పరామర్శించిన తూడి లచ్చన్న

గంగాధర,ప్రభాతవార్త:

మండలంలోని కాసారం గ్రామానికి చెందిన న్యాతారి మహేందర్ గత కొన్ని నెలలుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న సామాజికవేత్త తూడి లచ్చన్న వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు.వారికి మరో ధైర్యం కల్పిస్తూ కష్ట సమయంలో మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల జ్యోతి దామోదర్, టి యల్ యువసేన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ లో ప్రమాద కరంగా మూల మలుపులు

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త:



బోయిన్ పల్లి మండలం లోని మల్లాపూర్ గ్రామంలో లో ప్రమాద కరంగా మూల మలుపుల వల్ల ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాలకు గురి అవుతూ తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు పలువురు తెలిపారు. మూల మలుపుల వద్ద ప్రమాద సూచికలు గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యం లో ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

స్పెల్లింగ్ బి జాతీయ స్థాయి పోటీలలో వోవెల్స్ విద్యార్థికి ప్రథమ బహుమతి.

బోయిన్ పల్లి ప్రభాత వార్త



విశ్వం ఎడ్యు టెక్ సంస్థ ఆదివారం హైదరాబాద్, కూకట్ పల్లి (పి ఎన్ జీ స్కూల్) లో జాతీయ స్థాయి స్పెల్లింగ్ బి పోటీలను నిర్వహించింది. ఈ పోటీలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు తొమ్మిది రాష్ట్రాలకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మూడు కేటగిరీలలో నిర్వహించిన ఈ పోటీల్లో వోవెల్స్ పాఠశాలలో 3 వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎ. అవిశ, 6 వ తరగతి చదువుతున్న ఎం. శ్రీహర్ష పాల్గొన్నారు. కేటగిరీ 1 విభాగం లో ఎ. అవిశ జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకుంది. విజేతకు విశ్వం ఎడ్యు టెక్ సంస్థ నిర్వాహకులు ట్రోఫీ తో పాటు రూ. 5000 నగదు బహుమతి మరియు ప్రశంస పత్రం అందించారు. కేటగిరీ 2 విభాగంలో ఎం. శ్రీహర్ష సూపర్ స్పెల్లర్ బహుమతి మరియు ప్రశంస పత్రం గెలుచుకున్నారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు పాఠశాల కరెస్పాండంట్ జె. తిరుపతి రెడ్డి ప్రిన్సిపల్ జె. మమత బహుమతులను అందించి నగదు బహుమతి తో సత్కరించారు.

గొర్రేపల్లిలో పుష్కర ఘాట్ నిర్మించాలి

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండలం గొర్రె పెల్లి గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామాలకు గోదావరి తల్లి తమ గ్రామాలను తాకుతూ ప్రవహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నారు. మల్లాపూర్ మండలంలోని గొర్రేపల్లి, వెంపెల్లి, వెంకట్రావుపేట, పాత దామరాజుపల్లి, కొత్త దామరాజుపల్లి, వాల్గొండ తదితర గ్రామాలు గోదావరి పరివాహక ప్రాంతంలో ఉండటంతో ఆయా గ్రామాల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గోదావరి పుష్కరాల సమయంలో పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు, భక్తులు పుష్కర స్నానాలు చేసేందుకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని గొర్రేపల్లి గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తమ గ్రామంలో గోదావరి పుష్కర ఘాట్‌ను నిర్మించాలని కోరుతూ గ్రామ ప్రజలంతా ఏకమై సర్పంచ్ వెంకట్ రెడ్డి, అలల రంజిత్ జిల్లా రైతు సేవా సమితి పాదం భూమేష్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు.

గుర్తుతెలియని యాచకుడు మృతి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మండలంలోని కొరపల్లి గ్రామంలో గుర్తుతెలియని యాచకుడు మృతి చెందాడు.మృతి చెందిన వ్యక్తికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.వార్డు మెంబర్ నల్లగాశ హరీష్ జమ్మికుంట అంబులెన్స్ శేఖర్‌కు సమాచారం అందించగా వెంటనే జమ్మికుంట అంబులెన్స్ శేఖర్ స్పందించి, తన అంబులెన్స్‌లో మృతదేహాన్ని జమ్మికుంట మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. మృతుడు చిత్తు కాగితాలు ఏరుకుంటూ ఏది దొరికితే అది తింటూ జీవనం కొనసాగించేవాడని రాత్రి వేళలో గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న పాడుబడిన హోటల్లో పడుకునేవాడని తెలిపారు. మృతుని ఎడమ చేయి పైన ఏ యు అనే టాటూ ఉందని ఎవరికైనా ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.సమాచారం అందిన వెంటనే స్పందించి మృతదేహాన్ని మార్చురీకి తరలించేందుకు సహకరించిన అంబులెన్స్ శేఖర్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

మూఢనమ్మకంతో తల్లిని చంపిన కన్న కొడుకులు

వృద్ధురాలి అనుమానాస్పద మృతి కేసును ఛేదించిన పోలీసులు

వివరాలు వెల్లడించిన రూరల్ సిఐ శ్రీనివాస్

సైదాపూర్, ప్రభాతవార్త:



తల్లి ఇంట్లో చనిపోతే ఇల్లు వదిలి వెళ్లాల్సి వస్తుందనే మూఢనమ్మకంతో వృద్ధురాలైన కన్నతల్లినే వ్యవసాయ బావిలో పడేసి హత్య చేసిన దారుణ ఘటన సైదాపూర్ మండలంలో వెలుగుచూసింది. హుజురాబాద్ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... ఎలబోతారం గ్రామానికి చెందిన నూనె వెంకటమ్మ (80) గత కొంతకాలంగా పక్షవాతంతో మంచానికే పరిమితమైంది. నలుగురు కుమారులు వంతులవారీగా ఆమెకు భోజనం పెడుతూ చూసుకుంటున్నారు. ఈ క్రమంలో తల్లి పరిస్థితి విషమించడంతో, ఆమె ఇంట్లో చనిపోతే ఇల్లు ఖాళీ చేయాల్సి వస్తుందని భావించిన పెద్ద కుమారుడు నూనె సమ్మయ్య, చిన్న కుమారుడు నూనె శ్రీనివాస్ ఆమెను వదిలించుకోవాలని పథకం వేశారు. ఎవరూ లేని సమయంలో వృద్ధురాలిని సమీపంలోని వ్యవసాయ బావిలో పడేసి హత్య చేశారు. అనంతరం ఆమె కనిపించడం లేదంటూ నాటకమాడుతూ పోలీసులకు తప్పుడు సమాచారం ఇచ్చారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు లోతుగా విచారించడంతో కన్న కొడుకులే హంతకులని తేలింది. నిందితులపై బిఎన్ఎస్ సెక్షన్లు 103(1), 238 ఆర్/డబ్ల్యు 3(5) కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో చొరవ చూపిన సైదాపూర్ ఎస్ఐ కొప్పుల స్వాతి, ఏఎస్ఐలు పూదరి తిరుపతి, సంపత్ రెడ్డి, సిబ్బందిని ఆయన అభినందించారు.

విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మండలంలోని సింగాపూర్ విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో బ్యాంకింగ్,ఫైనాన్స్,ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ ప్రోగ్రామ్ కోర్సు పై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో రుబికాన్ ఫౌండేషన్, బజాజ్ ఫిన్సర్వ్ సీనియర్ ట్రైనర్ అభిషా బ్లెస్సీ మాట్లాడుతూ... విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ ప్రోగ్రామ్ కోర్సు ప్రాముఖ్యత, శిక్షణ విధానం గురించి తెలుసుకోవాలని అన్నారు. ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలోని కెరీర్ అవకాశాలపై అవగాహన కలిగి ఉంటే ప్రయోజనం ఉంటుందన్నారు. 120 గంటల శిక్షణా కార్యక్రమంగా రూపొందించిన ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా చెల్లుబాటు అయ్యే సర్టిఫికెట్ అందించబడుతుందని అన్నారు. ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ మాట్లాడుతూ త్వరలోనే కళాశాలలో సిపిబిఎఫ్ఐ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు.

ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మండల పరిధిలో గల మడిపల్లి గ్రామంలో డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో సోమవారం పెద్దంపల్లి గ్రామంలో ఎంఎల్ హెచ్ పి దిలీప్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాలలో ప్రజలకు అసంక్రామిత వ్యాధులు, రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు అందించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాలకు వచ్చిన ప్రజలకు సూపర్వైజర్ కొండపాక సదానందం, వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని దానికి నివారణ ఒకటే మార్గమని, రకరకాల కారణాలతో ఎయిడ్స్ సోకుతుందని ఎయిడ్స్ రోగులు సాధారణ రోగులేనని, ఇది అంటు వ్యాధి కానందున ఎయిడ్స్ రోగులను చులకన చేయరాదని, ఎయిడ్స్ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి క్లుప్తంగా వివరించినట్లు తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, డ్రై డే ల పై అవగాహన కల్పించారు. దిమల నివారణ అవి కుట్టకుండా, పుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమములో పెద్దంపల్లి గ్రామ సర్పంచ్ ఎగిత పద్మ కుమార్, మడిపల్లి గ్రామ సర్పంచ్ పసుల తిరుమల వెంకటేష్, హెల్త్ సూపర్వైజర్ కొండపాక సదానందం, ఏఎన్ఎంలు సంధ్య, శ్యామల, ఆశా కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

ప్రతి ఓటరూ ముఖ్యమే.. సర్ రెండో విడతనూ విజయవంతం చేయాలి

ఓటర్ల మ్యాపింగ్‌తోనే ఓటు హక్కుకు రక్ష కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వొడితల ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



నియోజకవర్గంలో ప్రతి ఓటరూ ఎంతో కీలకమని, మొదటి విడతలో చూపిన చొరవతోనే సర్ రెండో విడత ప్రక్రియను కూడా విజయవంతం చేయాలని కరీంనగర్ మాజీ సుడా చైర్మన్, హుజురాబాద్ నియోజకవర్గ సర్ ఇంచార్జి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పిలుపునిచ్చారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏ) ఖిసర్ ఫేజ్2ఖి పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ల మ్యాపింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి...ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మొదటి విడతలో బిఎల్ఏలు, కోఆర్డినేటర్లు సమన్వయంతో అంకితభావంతో పనిచేశారని అభినందించారు. ఓటర్ల నమోదు, సవరణల్లో ఏవైనా లోపాలు దొర్లినా సరిదిద్దుకోవడానికి, పేరు మార్పులకు లభించిన అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతీ ఓటరును సమగ్రంగా మ్యాపింగ్ చేసినప్పుడే భవిష్యత్తులో వారి ఓటు హక్కును కాపాడినవారమవుతామని స్పష్టం చేశారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేసే నిజమైన కార్యకర్తలకు మాత్రమే నామినేటెడ్ పదవులు దక్కుతాయని వొడితల ప్రణవ్ పేర్కొన్నారు. త్వరలోనే నియోజకవర్గ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులను పూర్తిస్థాయిలో భర్తీ చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, జిల్లా అధికార ప్రతినిధులు, పార్టీ కార్యదర్శులు, సర్ కో ఆర్డినేటర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్లు, దేవాలయాల చైర్మన్లు, అన్ని మండలాల అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, వార్డు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కమలాపూర్ ప్రభుత్వ భూమి ఆక్రమణపై విచారణ జరపాలి: పుల్ల అన్వేష్

కమలాపూర్: ప్రభాతవార్త.



కమలాపూర్ ఎర్రకుంటకు ఆనుకుని ఉన్న సుమారు ఎకరం ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి, నీటి తూములు, కాలువలు మూసివేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారని పుల్ల అన్వేష్ ఆరోపించారు. దీనిపై రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు నిర్ధారించి, ఆక్రమణ అయితే తొలగించి, మూసిన కాలువలను పునరుద్ధరించాలని పుల్లల అన్వేష్పే డిమాండ్ చేశారు. ఇది ప్రజా ప్రయోజనం కోసం చేస్తున్న పోరాటమని, సీఎంవో స్పందించి కలెక్టర్, తహసీల్దార్ లకు ఆదేశాలు ఇచ్చి విచారణ జరపాలని కోరాడు.

ప్రజావాణికి విశేష స్పందన

21 దరఖాస్తులు స్వీకరణ

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జమ్మికుంట ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో పద్మావతి,తహసిల్దార్ గడ్డం సుధాకర్, ఏవో మహమ్మద్ ఖాదర్ హుస్సేన్ తో పాటు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు ఒకే వేదికపై కూర్చుని ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. మొత్తం 21 అర్జీలు అందాయి.వాటిలో తహసిల్దార్ కి 7, మున్సిపల్ కమిషనర్ కి 6, మండల పంచాయతీ అధికారికి 2, వెటర్నరీ డాక్టర్ కి1, ఇరిగేషన్ ఏఈకి 1, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కి 1, హౌసింగ్ ఏఈ కి 2, మెడికల్ ఆఫీసర్ కి 1, మొత్తం 21 దరఖాస్తులు అందాయి. వచ్చిన ప్రతి అర్జీని అక్కడికక్కడే కంప్యూటర్ లో నమోదు చేసి, అర్జీదారులకు ప్రత్యేక రిజిస్ట్రేషన్ నంబర్ ఇచ్చారు. దీంతో తమ దరఖాస్తు ఏ దశలో ఉందో ప్రజలు సులభంగా తెలుసుకోవచ్చు.ఈ సందర్భంగా ఎంపీడీవో పద్మావతి మాట్లాడుతూ "ప్రజల సమస్యలు జిల్లా కేంద్రాల చుట్టూ తిరగకుండా మండల స్థాయిలోనే పరిష్కారం దొరకాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని తీసుకువచ్చిందనీ తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి 1 వరకు అన్ని శాఖల అధికారులు ఇక్కడే అందుబాటులో ఉంటారనీ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని అర్జీలు ఇచ్చిన 15 రోజుల్లోగా పరిష్కారంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.గతంలో చిన్న సమస్య కోసం కూడా ప్రజలు జిల్లాకు వెళ్లాల్సి వచ్చేదనీ ఇప్పుడు మండల కేంద్రంలోనే అన్ని శాఖల అధికారులు ఒకే చోట ఉండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మా సమస్యను నేరుగా అధికారులకు చెప్పుకునే అవకాశం వచ్చిందని అర్జీదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ, వైద్య శాఖల అధికారులు, మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీలో పనిచేస్తున్న మహిళా పారిశుద్ధ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళ పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేసిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్,కొలుగురి సురేష్,పరశురామ్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు తదితరులు పాల్గొన్నారు.